సాక్షి 24|7

జయశంకర్ భూపాలపల్లి

గురువారం 31-8-2017

మినీ FOCUS

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

- 9లో





డీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ సురేష్ రాథోడ్

నిట్‌లో డ్రగ్స్ జాడలు

- కొరియర్ ద్వారా కళాశాల లోకి క్రిస్టల్స్ సరఫరా
- గోవా, హైదరాబాద్‌లో స్ట్రిప్స్ కొనుగోలు
- మత్తును అరికట్టేందుకు కానరాని చర్యలు
- గతంలో ఒక విద్యార్థి ఆత్మహత్య
- తాజాగా ఇద్దరు స్టూడెంట్ల అరెస్టు

- వివరాలు మెయిన్‌లో

కాజీపేటలోని నిట్ కళాశాల గంజాయి మత్తు, డ్రగ్స్ కిక్కులో ఊగిపోతోంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సరస్వతి నిలయంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్నారు. గతంలో ఈ మాయలో పడి ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినా కళాశాల యంత్రాంగం దిద్దుబాటు చర్యలు చేపట్టలేదు. ఈ క్రమంలో తాజాగా ఇద్దరు స్టూడెంట్లను పోలీసులు అరెస్టు చేశారు. - సాక్షి ప్రతినిధి, వరంగల్

తీరొక్క చీర



2,39,847 మంది మహిళలకు బతుకమ్మ చీరలు

- వచ్చే నెల 18, 19, 20వ తేదీల్లో పంపిణీ
- వయసులవారీగా చీరల డిజైన్
- జిల్లాకు సిరిసిల్ల చీరలు
- వాటిని భద్రపరిచేందుకు ఆరు గోదాంలు

- వివరాలు 2లో

తీరొక్క పూలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కానుక అందిస్తోంది. ముస్లింలు, క్రైస్తవులకు రంజాన్, క్రిస్మస్ పండుగలను పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేస్తున్న మాదిరిగానే హిందూ మహిళలకు చీరలను పంపిణీ చేయనుంది. ఆహార భద్రత, ఆధార్ కార్డు కలిగి ఉండి 18 ఏళ్లు నిండిన ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయనుంది. - భూపాలపల్లి

కళాకారుల పాత్ర గొప్పది

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కళాకారులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని, వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి సంక్షేమానికి పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కళాకారులు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా

- మిగతా 2లో

మంచి పరిశోధనలు జరగాలి

- వీసీ నాయకత్వంలో లోపాలను అధిగమించాలి
- నిష్పక్షపాతంగా నివేదిక రూపకల్పన
- న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్

- వివరాలు 10లో

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- సెప్టెంబర్ 9, 10 తేదీల్లో విలేకరులకు శిక్షణ తరగతులు
- మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

- వివరాలు 10లో

ప్చ్.. బాగా లేదు..

“ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. ఈ పథకం అధికారుల పని తీరు బాగా లేదు. ఈ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ ఏజెన్సీల వ్యవహారం సరిగా లేదు. 2018 జనవరి ఒకటిన నూతన సంవత్సర కానుకగా ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాల్సిందే. ఇప్పటికైనా పనుల్లో వేగం పెంచండి.

- హన్మకొండ - కడియం శ్రీహరి, డిప్యూటీ సీఎం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

- వివరాలు 11లో

ప్రజల సౌకర్యార్థమే జనరిక్ మందులు

- నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి
- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సంపత్‌రెడ్డి



జనరిక్ మందుల షాపును ప్రారంభిస్తున్న లయన్స్‌క్లబ్ గవర్నర్ సంపత్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ అప్పయ్య

ములుగు: ప్రజల సౌకర్యం కోసమే ప్రధానమంత్రి జన ఔషది కేంద్రం(జనరిక్ మందుల షాపు)ను ఏర్పాటు చేసినట్లు లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ సంపత్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి ఆవరణలో క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందుల షాపును బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ మందుల దుకాణాల కంటే 40 శాతం తగ్గింపు ధరలో మందులను అందిచనున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలకు వైద్య, ఆరోగ్యశాఖ తరపున అన్నిరకాల సహకారం అందిస్తామన్నారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న 22 మంది లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీతో కుట్టుమిషన్లను అందించారు. దీంతోపాటు ఏరియా ఆస్పత్రికి వచ్చే రోగుల బంధువులకు సౌకర్యంగా 8 సిమెంట్ బెంచీలను అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మెన్ అబీబ్, జిల్లా చైర్మెన్ పింగిలి నాగరాజు, మండల చైర్మెన్ సానికొమ్ము రవీందర్‌రెడ్డి, సభ్యులు కొండి సాంబశివ, గంగిశెట్టి శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, చుంచు రమేశ్, ముక్కు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తీరొక్క చీర

భూపాలపల్లి: జిల్లాలోని 20 మండలాల్లో ఆహార భద్రత, ఆధార్ కార్డు కలిగి ఉండి 18 ఏళ్ల పైబడిన మహిళలు 2,39,847 మంది ఉన్నారు. వారందరికీ ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందించనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్ ఆకునూరి మురళి ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలోని 499 రేషన్ దుకాణాల ద్వారా సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో అర్హులైన వారందరికి చీరలు పంపిణి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. జిల్లాకు సరిపడా చీరలను సిరిసిల్ల నుంచి తెప్పించనున్నట్లు తెలిసింది.

వయసులవారీగా డిజైన్లు..

మహిళలందరికీ ఒకేమాదిరి చీరలను ఇవ్వకుండా వయసులవారీగా డిజైన్ చీరలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. 18–40 ఏళ్ల మధ్య మహిళలకు డిజైన్లు, బతుకమ్మ పండుగను ప్రతిబింబించే బొమ్మలతో కూడిన చీరలను అందిస్తారు. అలాగే 40 ఏళ్లు పైబడిన వారికి హుందాగా ఉండేలా ప్లెయిన్, చిన్న డిజైన్‌తో పాటు, బార్డర్ ఉన్న చీరలను పంపిణీ చేయనున్నారు.

గోదాములు సిద్ధం..

బతుకమ్మ చీరలు సెప్టెంబర్ 15వ తేదీలోపు జిల్లాకు చేరుకోనున్నాయి. చీరలను భద్రపరిచేందుకు జిల్లాలోని ఆరు ప్రాంతాలు గోవిందరావుపేట, చిట్యాల, తాడ్వాయి, కాటారం, వెంకటాపురం(ములుగు), గణపురంలో గోదాములను ఏర్పాటు చేశారు. వాటికి తహసీల్దార్లను ఇన్‌చార్జిలుగా నియమించి గోదాముల నుంచి కేటాయించిన మండలాల్లోని గ్రామాలకు చీరలను సరఫరా చేస్తారు. చీరల పంపిణీలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా ఉండేందుకు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, విలేజ్ ఆర్గనైజింగ్, చౌక ధరల దుకాణం డీలర్‌తో గ్రామ కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. చౌక ధరల దుకాణాలకు నోడల్ అధికారులుగా వీఆర్వో లేదా వీఆర్‌ఏలను నియమించి లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నారు.

మండలాలవారీగా లబ్ధిదారులు..

భూపాలపల్లి	21,860
చిట్యాల	13,245
ఏటూరునాగారం	9,971
గణపురం	12,696
గోవిందరావుపేట	11,158
కన్నాయిగూడెం	4,117
కాటారం	12,879
మహదేవ్‌పూర్	11,421
మల్హర్	9,761
మంగపేట	15,684
మొగుళ్లపల్లి	13,177
ములుగు	20,292
మహాముత్తారం	9,459
పలిమెల	2,469
రేగొండ	22,354
తాడ్వాయి	7,492
టేకుమట్ల	9,761
వెంకటాపూర్	11,713
వెంకటాపురం(కె)	11,108
వాజేడు	9,230
మొత్తం	2,39,847



పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



కలెక్టరేట్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వరకు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలసి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనంతరం అందించే పెన్షన్‌ను రద్దు చేసి ఉద్యోగులను మానసికంగా బాధపెడుతూ, ఆర్థికంగా వారిని రోడ్డున పడేశారన్నారు. బైక్ ర్యాలీలో రెవెన్యూ, వ్యవసాయ, ట్రెజరీశాఖ, విద్య, పశుసంవర్ధక, ఐసీడీఎస్, సమాచార శాఖ ఉద్యోగులతోపాటు ఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, డీపీఆర్‌వో రవికుమార్, వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరస్వామి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఆనంద్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

సీపీఎస్ విధానం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీని చీకటి రోజుగా భావిస్తు ఈ విధానానికి వ్యతిరేకంగా శుక్రవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ ఆసోసియేషన్(టీసీపీఎస్‌ఈఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎ రషీద్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల బిక్షపతి, మారబోయిన మహేందర్ వేర్వేరు ప్రకటనల్లో పిలుపునిచ్చారు. సీపీఎస్ వ్యతిరేక ఆందోళనకు ఉపాధ్యాయ భాష పండితు పరిషత్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య తెలిపారు.

కళాకారుల పాత్ర గొప్పది

▶మొదటిపేజీ తరువాయి

నలుమూలల నుంచి తరలి వచ్చిన కళాకారులు పట్టణంలోని జయశంకర్ విగ్రహం నుంచి ప్రధాన రోడ్డు మీదుగా భారత్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా స్పీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి జానపద ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారులు రాష్ట్ర ప్రజలందరిని వారి ఆటపాటలతో ఏకం చేశారన్నారు. గత ప్రభుత్వాలు కళాకారులను చిన్న చూపు చూశారని, దీంతో వారు నిరాదరణకు గురయ్యారన్నారు. జిల్లాలో అనేక మంది కళాకారులు ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుపతిరావు, జెడ్పీటీసి సభ్యురాలు మీరాబాయి, సాంస్కృతిక శాఖ అధికారులు రవికుమార్, సుదర్శన్, టీఆర్ఎస్ నాయకులు పొక్కూరి చిన్న రాజయ్య, కళాకారులు పాల్గొన్నారు.



కళాకారుల నృత్యాలు

హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచాలి

- విద్యార్థుల సంఖ్యను పెంచాలి
- సాంఘిక, సంక్షేమ హాస్టళ్లపై స్పీకర్ సమీక్ష

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను మెరుగుపరచి వారి సంఖ్యను పెంచుటకు అధికారులు దృష్టి సారించాలని శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆదేశించారు. కేటీపీపీ అతిథి గృహంలో బుధవారం సంక్షేమ శాఖ హాస్టళ్ల సలహా కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అన్ని హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. త్వరలో నియోజకవర్గంలోని హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తానన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఆర్డీఓ, జిల్లా ఎస్సీ శాఖ అభివృద్ధి అధికారి నంద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

నర్సింహులపేట(డోర్నకల్): మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ శివారు రూప్లాతండా సమీపంలోని దుర్గమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఎస్సై రాజ్‌కుమార్, స్థానికుల కథనం ప్రకారం.. రూప్లాతండా సమీపంలో కొమ్ములవంచకు వెళ్లే దారిలోని దుర్గమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి దుండగులు హుండీలు, అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లారు. కాగా రూ.7వేల విలువ గల బంగారం, రూ.4 వేల విలువ గల వెండి, రెండు హుండీలు, సుమారు రూ.4 వేల నగదు చోరీకి గురైనట్లు ఆలయ చైర్మన్ హచ్చునాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నెల్లికుదురు ఎస్సై రాజ్‌కుమార్, నర్సింహులపేట ఎస్‌హెచ్‌ఓ రవీందర్.. సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పశువుల అక్రమ తరలింపునకు యత్నం

- ఇద్దరిపై కేసు



పశువులను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి రాంచందర్‌నాయక్, ఎస్సై అశోక్

కురవి: పశువులను అక్రమంగా తరలించేందుకు యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై తీగల అశోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నిందితులు మోహన్, రమేష్.. మండలంలోని లచ్చిరాంతండా సమీపంలోని గుట్టల వద్ద మంగళవారం 53 పశువులను కట్టేసి, అక్కడి నుంచి తరలించేందుకు సిద్ధంగా ఉంచారు. బీజేపీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే రోజు రాత్రి కురవి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పశువులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితులు బోడ మోహన్, జినుక రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు ఉన్న పశువులను అప్పగించి, మిగిలిన పశువులను గోశాలకు తరలిస్తామని కురవి పశువైద్యాధికారి చంద్రునాయక్ తెలిపారు.

అనాథ వృద్ధుడి మృతి

ఏటూరునాగారం: జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కన్నాయిగూడెంలోని పీహెచ్‌సీ ఎదుట బుధవారం 65ఏళ్ల వృద్ధుడు మృతి చెందాడు. ఏఎస్సై శ్యాం కథనం ప్రకారం.. రెండు రోజుల క్రితం ఆస్పత్రి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో వృద్ధుడిని వదిలివెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతూ అతను బుధవారం మృతి చెందాడు. కాగా పోస్టుమార్టం నిమిత్తం సామాజిక ఆస్పత్రికి తరలించామని ఏఎస్సై తెలిపారు. వృద్ధుడి వివరాలు తెలిసినవారు తమను సంప్రదించాలని పేర్కొన్నారు.

తాళం వేసి ఉన్న ఇళ్లే టార్గెట్

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- రూ.5.5లక్షల విలువల గల బంగారం, వెండి, ల్యాప్‌టాప్ స్వాధీనం



నిందితుల అరెస్ట్ చూపుతున్న ఏసీపీ పూజ



స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

వరంగల్ క్రైం: వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడిన ముగ్గురు దుండగులు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. చోరీ చేసిన ఆభరణాలను వరంగల్ ఎల్లంబజార్‌లో విక్రయిస్తుండగా పక్కా సమాచారంతో సీసీఎస్ పోలీసులు వల పన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.5.5 లక్షల విలువల గల 158 గ్రాములు బంగారం, 350 గ్రాముల వెండితో పాటు ల్యాప్‌టాప్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను క్రైం ఏసీపీ పూజ మంగళవారం మట్టెవాడలోని సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా ములుగు ఘణపురం మండలానికి చెందిన నెరడిగొమ్ము కిషోర్‌కుమార్.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వినాయకనగర్ కుతుబుల్లాపూర్‌లో ఉంటున్నాడు. ఇతను కొంతకాలం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డాటాఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసి కొద్ది రోజుల క్రితం గోదావరిఖనికి వచ్చాడు. అదే ప్రాంతానికి చెందిన వడ్ల రవితో పరిచయం ఏర్పడి ఇద్దరూ మద్యానికి బానిసయ్యారు. జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో చోరీలకు పాల్పడ్డారు.

జైలు నుంచి విడుదలై..

గతంలో ఈ నిందితులిద్దరూ గజ్వేల్, హుజురాబాద్, జగిత్యాల పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లారు. అలాగే, 2005లో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసుల్లో కిషోర్‌కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ వివరించారు. ఈ ఏడాది జూన్‌లో సిద్దిపేట పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించగా బెయిల్‌పై వచ్చిన కిషోర్‌కుమార్ తిరిగి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.

మరో నిందితుడు నాగర్‌కర్నూల్ జిల్లా వరికొప్పుల గ్రామానికి చెందిన కంప నిరంజన్.. మంచిర్యాల, గోదావరిఖని, సుల్తానాబాద్, పోలీస్ స్టేషన్ పరిదిలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లాడు. ఈనెల 17న నిరంజన్‌తో మరో నిందితుడు చితరి శ్రీనివాస్‌తో కలిసి నగరంలోకి వచ్చి కాజీపేట పీఎస్ పరిధిలోని ప్రశాంత్‌నగర్, జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామం లో తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు.

వరుస చోరీలపై నిఘా..

నగరంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు స్థానిక బులియన్ మార్కెట్‌పై నిఘా పెట్టామని ఏసీపీ పూజ తెలిపారు. చోరీ చేసిన బంగారం, వెండిని విక్రయించేందుకు నిందితు లు బుధవారం వరంగల్‌లోని బులియన్ మార్కెట్‌కు వస్తు న్నట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఆభరణా లు అమ్మడానికి ముగ్గురు నిందితులు వస్తున్నారనే పక్కా సమాచారంతో సీఐ డెవిడ్‌రాజ్ తన సిబ్బందితో అక్క డి వెళ్లారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

పోలీసులకు సీపీ అభినందన

నిందితులను అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ చూపిన ఏసీపీ పూజ, సీఐ డెవిడ్ రాజ్, ఎస్సై సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏఎస్సై సంజీవరెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్లు వీరస్వామి, శివకుమార్, శ్రీనివాసరాజు, కానిస్టేబుళ్లు మహ్మద్‌అలీ, మహేశ్వర్, రవికుమార్, రాజశేఖర్ హరికాంత్, జంపయ్యను సీపీ సుధీర్‌బాబు అభినందించారు. నగరంలో ఎక్కడా చోరీలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

- భద్రాద్రి కొత్తగూడం జిల్లా ఎదిరగుట్టల సమీపంలో ఘటన
- సూరవీడు గ్రామంలో విషాదం



ఘటన స్థలంలో శివ, లక్ష్మణ్ మృతదేహాలు

వెంకటాపురం(కె)(భద్రాచలం): రోడ్డు మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన మండల సరిహద్దులోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎదిరగుట్ట సమీపంలో బుధవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లా వెంకటాపురం(కె) మండలంలోని సూరవీడు గ్రామానికి చెందిన కెక్కం శివ(30), ముక్కెర లక్ష్మణ్(40) ద్విచక్ర వాహనంపై చర్ల వైపు నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. ఎదిరగుట్టల మలుపు వద్ద ద్విచక్ర వాహనం వేగాన్ని అదుపు చేయలేక వెంకటాపురం వైపు నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టారు. దీంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు శివ సూరవీడు పంచాయతీ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ముక్కెర లక్ష్మణ్ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నా రు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సూరవీడు గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రమాదం.. విషాదం

హైడ్రా వాహనం ఢీకొని ఆటోడ్రైవర్ మృతి

న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల రాస్తారోకో



మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న బంధువులు

మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నడిచివెళ్తున్న ఓ ఆటో యజమానిన(డ్రైవర్)ను వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఎల్లంపేట శివారు లక్ష్మతండాకు చెందిన గుగులోతు రవినాయక్(30) ఇటీవలే ఆటో కొనుగోలు చేసి మరిపెడ నుంచి తొర్రూరు వైపు ప్రయాణికులను చేరవేస్తుంటాడు. బుధవారం కార్గిల్ సెంటర్ సమీపంలో ఆటోస్టాండ్ వద్ద ఆటో నిలిపి రోడ్డు దాటుతుండగా ఖమ్మం నుంచి తొర్రూరు వైపు వెళ్తున్న హైడ్రా వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో వాహనానికి ముందు ఉన్న కొండి.. రవినాయక్ తలకు తగిలింది. దీంతో రవి అక్కడే పడిపోగా అతనిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అయితే రవి అప్పటికే మృతి చెందాడని వైద్యులు చెప్పారు. కాగా తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కార్గిల్ సెంటర్ వద్ద రవి మృతదేహంతో కుటుంబ సభ్యులు రాస్తారోకో నిర్వహించారు. సీఐ ఇస్లావత్ శ్రీనివాస్, ఎస్సై లావుడ్య నరేష్ అక్కడకి చేరుకుని సముదాయించడంతో వారు రాస్తారోకో విరమించారు. అయితే న్యాయం చేసేవరకూ రవి మృతదేహాన్ని పోస్టుమార్టంకు అనుమతించమని కుటుంబసభ్యులు స్పష్టం చేశారు. రాత్రి కావడంతో రవి మృతదేహాన్ని పీహెచ్‌సీలో ఉంచారు. కాగా మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ‘రెడ్యా’ పరామర్శ

స్థానిక పీహెచ్‌సీలో రవినాయక్ మృతదేహాన్ని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రామసహాయం రంగారెడ్డి, గుడిపుడి నవీన్, డీఎస్ రవిచంద్ర, రామసహాయం సత్యనారాయణరెడ్డి, అయూబ్‌షా ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

రైల్వే ప్రయాణికుల రక్షణే లక్ష్యం

- 182 టోల్‌ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్‌పీఎఫ్ సీనియర్ డీఎస్సీ



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎస్సీ రామకృష్ణ

కాజీపేట రూరల్: రైలు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకే చేర్చడమే ఆర్పీఎఫ్ లక్ష్యమని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సికింద్రాబాద్ సీనియర్ డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ భూక్యా రామకృష్ణ అన్నారు. బుధవారం కాజీపేట ఆర్పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది పని తీరును పర్యవేక్షించారు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే 182 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ప్రయాణికులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైళ్లలో చోరీలను నివారించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. రైళ్లలో హిజ్రాల సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ట్విట్టర్, ఆన్‌లైన్ ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారించేందుకు చర్య తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాలంలో హిజ్రాలపై 200 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ మురళికృష్ణ, ఆర్‌పీఎఫ్ సీఐ వీరన్న పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న సీసీఈ గోపిసింగ్

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన సీసీఈ

మహబూబాబాద్ రూరల్: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ చీఫ్ కమ్యునికేషన్స్ ఇంజనీర్ బి.గోపీసింగ్ మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాట్ ఫాం నం. 1, 2పై ఉన్న వసతులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పారిశుధ్య నిర్వహణ, వాహనాల పార్కింగ్ స్థలా లను పరిశీలించారు. కమర్షియల్, ఇతర అధికారులు, సిబ్బంది ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై అధికారులను హెచ్చరించారు. స్టేషన్ సేఫ్టీ, స్వచ్ఛభారత్ నిర్వహణపై సమీక్షించారు. డివిజనల్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ ఎంవీఎన్ఎస్ ప్రసాద్, వరంగల్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రా జ్‌గోపాల్, టెక్నికల్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ప్రేమ్‌దాస్, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు దారునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే కహానీ

డీజిల్ లోకోషెడ్‌లో రైల్వే కార్మికుల నిరసన

పోస్టులను సరెండర్ చేయరాదని డిమాండ్

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ లోకోషెడ్‌లో బుధవారం రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో గల గుంతకల్, గుత్తి, విజయవాడ, మౌలాలీ, కాజీపేట డీజిల్ లోకోషెడ్‌లో ఉన్న 49 పోస్టులను సరెండర్ చేయాలని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రాంచ్ సెక్రటరీ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ సరెండర్ చేసే 49 పోస్టుల మనీ వ్యాల్యుతో గుంతకల్ నుంచి నంద్యాల వరకు విద్యుదీకరణకు ఉపయోగించే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ప్రస్తుతం షెడ్‌లో ఉన్న లోకోల నిర్వహణతో కార్మికులపై అదనపు పని భారం పడుతుందని, ఇప్పుడు కొత్తగా సరెండర్ చేసే పోస్టులతో మరింత పని భారం పడనుందన్నారు. పెండింగ్‌లో ఉన్న గ్రేడ్- 1 నుంచి ఎంసీఎం పదోన్నతులను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు ఎస్.సూర్యనారాయణ, వేదప్రకాష్, వి.సారంగపాణి, ఎన్.సుబ్రమణ్యం, డి.వెంకటస్వామి, పి. రమేష్, ఎ.యాదగిరి, ఎస్‌కె.జానీ, నాగరాజ్, ఎస్.శ్రీనివాస్, కేవీ.రావు, వి.భిక్షపతి, ఇందిర, రమణలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

'బట్టి' మాటలు కట్టిపెట్టు

- కాంగ్రెస్ గూటికి టీఆర్ఎస్ నాయకులని బట్టి విక్రమార్క ప్రకటించడం హాస్యాస్పదం
- ఎద్దేవా చేసిన టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు



మాట్లాడుతున్న తక్కళ్లపల్లి రవీందర్‌రావు

హన్మకొండ: టీఆర్ఎస్ పార్టీ నాయకులు 8 మంది మంత్రులు, 15 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని, వారంతా టీఆర్ఎస్‌ను వీడనున్నట్లు మల్లు బట్టి విక్రమార్క అనడం హాస్యాస్పదమని వరంగల్ ఉమ్మడి జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు తక్కళ్ళపల్లి రవీందర్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ నాయకులు టీఆర్ఎస్‌లో చేరకుండా ఉండేందుకు మల్లు బట్టి విక్రమార్క జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్‌కు సమర్థవంతమైన నాయకత్వం లేదని విమర్శించారు. 2019లో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. టీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులపై విమర్శించడం సరికాదన్నారు. మిషన్ భగీరథ, ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ కాకతీయ చాలా అద్భుత ఫలి తాలు ఇస్తాయన్నారు. రైతుల సమగ్రాభివృద్ధి కోసం చేపడుతున్న భూ సర్వే ద్వారా వారికి లబ్ధి చేకూరుతుందన్నా రు. టీఆర్ఎస్ నాయకులు మార్నేని రవీందర్‌రావు, ఎడవెల్లి కృష్ణారెడ్డి, జన్ను జకార్య, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, చేవెల్లి సంపత్, రాజు, కత్తరపల్లి దామోదర్, హరిరమాదేవి, శ్రీజానాయక్, పద్మ, రహిమున్నీసా బేగం పాల్గొన్నారు.

కంపు... కంపు...



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణం లోని సింగరేణి ఏరియా వర్క్‌షాపు ఎదుట కంపు వాతావరణ నెలకొంది. మురికి కాలువలు లేక పోవడంతో వర్షనీరు ఆ ప్రాంతంలో నిలిచి ఉంటుది. గుంతలు ఉండటం వల్ల నీరు నిలిచి దుర్వాసన వెద జల్లుతుంది.

– శివరాత్రి రమేష్, స్థానికుడు

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

పత్తికి తెగులు.. రైతుకు గుబులు

ఆందోళన చెందవద్దంటున్న వ్యవసాయాధికారులు

మొగుళ్లపల్లి:

ఓ మోస్తారుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పుడిప్పుడే పత్తి చేనుల్లోని మొక్కలు పూత దశకు చేరుకుంటున్నాయి. ఈ తరుణంలో పత్తి పంట సాగుపై ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలకు ఎదురుదెబ్బ తగులుతోంది. వడలిపోతున్న పత్తి పంటను చూసి రైతులు అందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం పత్తికి ఎకరాకు 20వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని ఇప్పుడు తెగుళ్ల రావడంతో మా పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే అన్ని రకాల వ్యాధులు ప్రమాదకరం కాదని వ్యవసాయశాఖాధికారులు రైతులకు భరోసా ఇస్తున్నారు.



వడలిపోయిన పత్తిమొక్క

పత్తి పంటను వడలు తెగులు (వైల్డ్ డీసీస్) అశించడంతో వ్యవసాయాధికారులు కొన్ని జాగ్రత్తలు సూచిస్తున్నారు. వర్షం నీరు మొక్క చుట్టూ నిలిచినప్పుడు మాత్రమే ఈ తెగులు సోకుతుందని నీరు ఇంకిన తర్వాత మొక్క మామూలు స్థితికి చేరుకుంటుందని అధికారులు తెలియజేస్తున్నారు.

పెట్టుబడులు పెరిగాయి.



ఈ ఏడాది రెండు ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తున్నా.. ఇప్పటికే ఎకరాకు రూ. 20 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాను. కానీ తెగుళ్ల రావడంతో పత్తి పూర్తిగా వాలిపోయింది.

– బండారి మొగిలి, రైతు మొగుళ్లపల్లి

తెగుళ్ల నివారణకు చర్యలు..



ప్రస్తుతం పత్తి పంటకు తెగుళ్ల రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెగుళ్ల నివారణ కోసం వ్యవసాయాధికారుల సలహాలు సూచనలు పాటించాలి.

–కృష్ణారెడ్డి మండల వ్యవసాయాధికారి, మొగుళ్లపల్లి

న్యూస్ బాక్స్

జాగృతి మహిళా విభాగం మండల కమిటీ

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ జాగృతి మహిళా విభాగం కో కన్వీనర్‌గా తోట మమత, నియోజకవర్గ కన్వీనర్‌గా చందుపట్ల సౌజన్యలను నియమించినట్లు జిల్లా కన్వీనర్ ఏదుల సారక్క ప్రకటనలో తెలిపారు. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన 20 మంది మహిళలు జాగృతిలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వరలక్ష్మి, విజయ్‌కుమార్, జ్యోతి, సారక్క, భషీర్ పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణ కమిటీ

భూపాలపల్లి అర్బన్: ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భూపాలపల్లి పట్టణ కమిటీని బుధవారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా మాదాసి సతీష్, ఉపాధ్యక్షుడిగా రవికిషోర్, ప్రధాన కార్యదర్శిగా మహెందర్, సహయ కార్యదర్శిగా కారుకురి సతీష్, కోశాధికారిగా సదానందం, సభ్యులుగా శ్రీనివాస్, రవి, మల్లేష్, శ్రీను, రాజులను నియమించినట్లు తెలిపారు.

సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

మొగుళ్లపల్లి: సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల శాఖ అధ్యక్షుడు చిలుకమారి సదానందం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో పెన్షన్ విద్రోహ దినం గోడ పత్రికను మండల విద్యాశాఖాధికారి వేల్పుల ప్రబాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. డీటీఎఫ్ మహిళా ఉపాధ్యక్షురాలు పద్మలత మాట్లడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఆమె కోరారు. టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు, ఎమ్‌డీ ఇసాక్‌అలీ, శ్రీనివాస్, డీజీటీయూ మండల అధ్యక్షుడు చక్రధర్, టీసీపీఎస్‌ఈఏ జిల్లా కార్యదర్శి శ్రీరాం రఘుపతి, మండల ఉపాధ్యక్షుడు కుమారస్వామి, ప్రచార కార్యదర్శి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత...

మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామానికి చెందిన మడిపెల్లి రాజు విష జ్వరంతో మంగళవారం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బుధవారం ఎంపీపీ నల్లబీం విజయలక్ష్మి పరామర్శించి రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ చంద్రమౌళి, జగన్ తదితరులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎంపీడీఓకు వీసీఓల వినతి

చిట్యాల: వయోజన విద్య మిషన్‌లో పనిచేస్తున్న సాక్షరభారత్, మండల, గ్రామ కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండల కోఆర్డినేటర్ల ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కట్కూరి మొగిలి, వీసీఓల సంఘం మండల అధ్యక్షుడు నేరేళ్ల తిరుపతి, కార్యదర్శులు సంపత్, గంధం సురేష్, కుమారస్వామి కోరారు. బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ త్రివిక్రమ రావుకు అందజేశారు. ఈసందర్భముగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తక్కువ గౌరవ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించడం లేద న్నారు. ప్రభుత్వ వివక్షను ఎండగడుతూ గురువారం నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేయనున్నామన్నారు. చిట్యాల, టేకుమట్ల మండలాలలోని వీసీఓలు సమ్మెకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వీసీఓలు లత, శిరీష, సురేందర్, చిరంజీవి, వేణు, రమ, మధునయ్య, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

ఎంపేడుకు బస్సుసర్వీసు నడపాలి

ప్రధాన రహదారిపై విద్యార్థులు, గ్రామస్తుల ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

టేకుమట్ల: మండలంలోని ఎంపేడు గ్రామానికి కరీంనగర్ జిల్లా జమ్మికుంట నుంచి బస్సు నడపాలంటూ టేకుమట్ల ప్రధాన రహదారిపై విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఎంపేడు నుంచి చదువు కోసం వావిలాల, జమ్మికుంటకి వెళుతున్నామని, గ్రామానికి బస్సు రాక, 12 కిలోమీటర్లు నడవాల్సి రావడంతో నానా పాట్లు పడుతున్నామని విద్యార్థులు వాపోయారు. స్పీకర్ మధుసూదనాచారి తమ సమస్యను అర్థం చేసుకుని బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ ధర్నాకి ఎంపీపీ బందెల స్నేహలత, నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్రమ్, సతీష్, అనీల్, శ్రీధర్ మద్ధతు పలికారు. తమ గ్రామ సమస్యని డిపో మేనేజర్‌కి తెలియజేశామని, రోడ్డు వెంట బస్సు నడిస్తే పడిపోయే ప్రమాదం ఉన్నందున, బస్సును పంపలేమని తెలిపినట్లు ఎంపేడు సర్పంచ్ కొలిపాక రాజేశ్వరి తెలిపారు.

విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలి

రేగొండ: విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అర్థికంగా ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రేసోసు బ్రహ్మచారి అన్నారు. బుధవారం మండలంలోని సంఘం మండల స్థాయి సమావేశంలో మండల కేంద్రానికి చెందిన గుంటోజు శ్రీనివాస్‌ను విశ్వబ్రహ్మణుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి కిషన్, కోశాధికారి రమేష్, శ్రీహరి పాల్గొన్నారు.

తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల జారీపై ఆర్డీవోకు ఫిర్యాదు



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

చిట్యాల: మండలంలోని చల్లగరిగె, చిట్యాల గ్రామాలలో బాలసంత కులానికి(బీసీ–ఏ) చెందిన వ్యక్తులకు రెవెన్యూ అధికారులు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల ఓదెలుమాదిగ, గౌరవ మండలఅధ్యక్షుడు గుర్రపు రాజమౌళిమాదిగ విలేకరులకు తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ మురళి కార్యాలయంలో, ఆర్డీఓ వీరబ్రహ్మచారికి వారు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలసంత, బుడగజంగాలను బీసీ జాబితాలో చేర్చగా. రెవెన్యూ అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతూ తప్పుడు కుల ధృవీకరణపత్రాలు తీసుకుంటున్నారని, అలాంటి వ్యక్తుల పై చర్యతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శ్రీను, ఓదెలు, రాజేందర్, సమ్మయ్య, సంపత్, సారయ్య, సాంబయ్య ఉన్నారు.

లోకల్ వాయిస్

పందులను తరలించాలి



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. మురికి కాలువలు, చెత్తకుండీలలో బొర్లుతూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. దీంతొ దుర్వాసన వ్యాపిస్తోంది. చిన్న పిల్లలు ఆ దుర్వాసన తట్టుకోలేక అనారోగ్యం పాలవుతున్నారు. పందులను తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ నగర పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

-ఉప్పల రాజు, భూపాలపల్లి

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం– 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1428	1058
పల్లికాయ	4300	2000
కందులు కొత్తవి	4326	3859
పెసర్లు	4959	3259
ఆముదాలు	3666	3666
ఆలుచందలు (నల్లవి)	5255	4812
కుంకుడుకాయ	1059	1059
చిక్కుడు	2501	2501
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5120	4750
పసుపు(క్వింటాల్)		
కాడి	7000	6000
గోల	6600	5600
మిర్చి(క్వింటాల్)		
తేజ	5000	2000
వండర్‌హాట్	3200	1200
తాలు	1100	500



పాడి-పంట

చీడపీడలు-నివారణ చర్యలు

దుగ్గొండి(నర్సంపేట): ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంట వివిధ ప్రాంతాలలో 20 నుంచి 30 రోజుల వయసులో ఉంది. వరి దుబ్బుల పిలకలు తొడుగుతున్నాయి. ఈ దశలో పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటేనే అధిక పిలకలు వస్తాయి. మారిన వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వరి పంటలో ఉల్లికోడు(గొట్టాలపురుగు) ఉధృతి ఎక్కువగా కనిపిస్తోందని వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం వరి పంట శాస్త్రవేత్త సతీష్‌చంద్ర తెలిపారు. రైతులు వెంటనే జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వారం రోజుల పాటు వరి రైతులు పంటలో చేపట్టాల్సిన చర్యలను ఆయన వివరించారు. 20 నుంచి 30 రోజుల దశలో ఉన్న వరి పంటలో కలుపు తీసిన అనంతరం పైపాటు ఎరువుగా ఎకరాకు 35 నుంచి 40 కిలోల యూరియా వేయాలి. వరి మడిలో నీరు లేకుండా తీసివేసి యూరియా చల్లాలి. యూరియా చల్లిన 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.

ఉల్లికోడు(గొట్టాల పురుగు):

తడి, పొడి వాతావరణ పరిస్థితుల వల్ల వరి పంటలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విజయమసూరి, సొనామసూరితో పాటు సన్న రకాల వరి రకాలలో ఉల్లికోడు ఆశించింది. వరి దుబ్బుల పిలకలు గొట్టాల వలే మారండంతో పాటు ఆకులు మాడి వెండి రంగు గొట్టాల రూపంలో తయారవుతాయి. ఇలా పంట కనిపిస్తే ఉల్లికోడు ఆశించినట్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయాలి.

మొగిపురుగు(కాండం తొలుచు పురుగు):

వరి దుబ్బులలోని పిలకలను లాగితే అలాగే సునాయసంగా ఊడి వస్తాయి. వరి ఆకులు ఇటుక రంగులోకి మారుతాయి. ఈ లక్షణాలను గమనించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. ఎకరం వరిపొలానికి 8 కిలోల కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు వేయాలి.

అధిక తేమతో వాడిపోతున్న పత్తి మొక్కలు..

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పత్తి పంట 60 నుంచి 70 రోజుల వయసులో పూత, కాత దశలో ఉంది. 12 రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూమిలో తేమ ఎక్కువ అయింది. దీంతో తేమను భరించలేక పత్తి మొక్కలు వాడిపోయి చనిపోయే దశకు చేరుకుంటున్నాయి. తేమ వల్ల భూమిలోని పోషకాలను మొక్క తీసుకోలేక పోవడం వల్ల ఎరుపు రంగులోకి మారుతుంది. ఇలాంటి పరిస్థితులలో పత్తి పంటను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త సీతాలం మాలతి వివరించారు.



ఉల్లికోడు(గొట్టాలపురుగు) ఆశించిన వరిపంట



వరిపై మొగిపురుగు వాలిన దృశ్యం





కాండంతొలుచు పురుగు ఆశించిన వరి పంట, అధిక తేమ ప్రభావంతో వాడిపోతున్న పత్తి మొక్కలు

అంతరకృషి.. అత్యంత ఆవశ్యం..

అధిక తేమ పరిస్థితి నుంచి మొక్కలను త్వరగా కొలుకునేలా చేయడానికి పత్తిలో వీలైనంత మేరకు అంతరకృషి చేయాలి. ఎద్దులతో దుక్కిచేసి బోదె తోలడం కాని, మనుషలతో భూమిని కలుపుతీసినట్లు కదిలించడం గాని చేసినట్లయితే భూమి త్వరగా ఆరిపోయి మొక్కలకు సరిపడనంత ఆక్సీజన్‌ను మొక్కకు అందుతోంది.

కలుపునివారణ...

20 నుంచి 25 రోజుల వయసులో ఉన్న వరిలో నేరుగా కలుపు తీయడానికి కూలీల కొరత ఉంటే వరిలో గడ్డిజాతి మొక్కలతో పాటు, ఊద నివారణకు 10 లీటర్ల నీటికి 5 మిల్లీలీటర్ల తారక్ మందును గాని, నామినీగోల్డ్ మందును గాని గాలి లేని సమయంలో వరిపంటపై పిచికారీ చేయాలి. ఎకరాకు 100 మిల్లీలీటర్ల మందు సరిపోతోంది. పొలం చుట్టూ ఉన్న గట్లపై గడ్డి లేకుండా చూడాలి.

అధిక తేమ ప్రభావం...

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల పత్తి పంటలో అధిక తేమ ఉంది. దీంతో చాలా ప్రాంతాల్లో పత్తి మొక్కలు తేమను భరించలేక ఆకుల వాడిపోయి చనిపోతున్నాయి. దీంతో రైతులు పూర్తిగా నష్టాల పాలు కావాల్సి వస్తుంది.

- వర్షాలు తగ్గు ముఖం పట్టగానే వాడిపోయిన పత్తి మొక్కల మొదళ్ల వద్ద లీటరు నీటికి 3గ్రాముల బ్లెటాక్స్ మందును కలిపి మొక్క మొదలు వద్ద వేరు తడిసేలా పోయాలి.
- వర్షం తగ్గగానే యూరియా కరిగేంత పదును ఉన్న సమయంలో కిలో యూరియాకు 3గ్రాముల సాఫ్ మందును కలిపి పైపాటుగా వేయాలి. ఇలా చేస్తే వేరుకుళ్లు నుంచి రక్షణ పొంది మొక్కలు చనిపోవు.
- అధిక తేమకారణంగా భూమిలోని పోషకాలను మొక్క తీసుకోలేదు. దీంతో ఆకులు ఎరుపు రంగుకు మారుతాయి. ఇలాంటి సమయంలో లీటరు నీటికి 10 గ్రాముల మల్టీకే గాని, 19–19–19 పొడి మందును కలిపి పత్తి మొక్కలపై పిచికారీ చేయాలి.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవదర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కఛ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

గుంటూరు
వరంగల్
వాతావరణం
గరిష్టం కనిష్టం
34.8/24.0
31.6/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్ర్కీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ర్కీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

ఇద్దరే సిబ్బంది.. వందలాది రిజిస్ట్రేషన్లు

- ఐటీడీఏకు పోటెత్తుతున్న నిరుద్యోగులు
- ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కోసం పాట్లు

ఏటూరునాగారం:

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ట్రైబల్ నిరుద్యోగులు ఏటూరునాగారం ఐటీడీఏకి పోటెత్తుతున్నారు. ప్రభుత్వం ఇటీవల అటవీశాఖ బీట్, సెక్షన్ అధికారుల నియామకం కోసం ఉత్తర్వులు జారీ చేయగా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. ఉప ఉపాధి కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతోంది. ఉప ఉపాధి కార్యాలయంలో ల్యాబ్ అసిస్టెంట్, మరో సహ ఉద్యోగి మాత్రమే ఉండడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఐదు జిల్లాల నుంచి తరలివచ్చే అభ్యర్థుల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థుల మధ్య తరుచుగా తోపులాటలు చోటుచేసుకుంటున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది సంఖ్యను పెంచి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఒక ఆగస్టు నెలలోనే 1300 ల దరఖాస్తులు వచ్చినట్లు ల్యాబ్ అసిస్టెంట్ సారయ్య పేర్కొన్నారు.


విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఉద్యోగులు


ఉప ఉపాధి కార్యాలయం వద్ద నిరుద్యోగుల ఇక్కట్లు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితుడిగా మొగిలి



గణపురం(భూపాలపల్లి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితుడిగా గణపురం మండల కేంద్రానికి చెందిన జన్నె మొగిలిని నియమించినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొగిలి జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా పని చేశారు. 1999 నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తనకు పదవి ఇచ్చేందుకు సహకరించిన నాయకులందరికీ మొగిలి కృతజ్ఞతలు తెలిపారు.

జీవనోపాధి మెరుగు పరిచేందుకే 'స్త్రీనిధి' రుణాలు

- కలెక్టర్ ఆకునూరి మురళి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

భూపాలపల్లి: మహిళల జీవోనోపాధిని మెరుగు పరిచేందుకే ప్రభుత్వం స్త్రీనిధి రుణాలను అందజేస్తున్నట్లు కలెక్టర్ ఆకునూరి మురళి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన జిల్లా మహిళ సమాఖ్యల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలోని 20 మండలాల సమాఖ్య పాలకవర్గం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఆర్మీలో చేరేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మండల మహిళా సమాఖ్యల వద్ద నిరుద్యోగులు తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్ మాట్లాడుతూ.. ఫారెస్టు బీట్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మహాదేవ్‌పూర్, ఏటూరునాగారం, భూపాలపల్లిలో మూడు సెంటర్లు ఏర్పాటు చేశామని అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డీఆర్‌వో మోహన్‌లాల్, డీఆర్‌డీవో చంద్రమౌళి గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు మూడు నెలల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలపారు.

పాఠశాలల్లో మానిటరింగ్ అధికారితనిఖీలు

గోవిందరావుపేట: జిల్లా మానిటరింగ్ అధికారి మనోహర్‌నాయక్ బుధవారం మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుంపెల్లిగూడెం ఉన్నత పాఠశాల, కర్లపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఎంపీయూపీఎస్ మొద్దులగూడెం, పస్రా జెడ్పీ ఉన్నత పాఠశాల సందర్శించారు. విద్యార్థుల ప్రగతిని పరీక్షించి, రికార్డులు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.

బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

సబ్ కలెక్టర్ గౌతమ్‌కుమార్

ఏటూరునాగారం: వ్యాపారులు బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకొని వారితో వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంలోని బస్టాండ్ నుంచి బొడ్రాయి వరకు ఉన్న దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో కనిపించిన పిల్లల ఆధార్‌కార్డులు పరిశీలించారు. 18 సంవత్సరాలు లోపు ఉన్న వారితో పనిచేయిస్తే షాపు యజమానిపై కేసు నమోదు చేసి, దుకాణాలు సీజ్ చేస్తామన్నారు. కూరగాయల దుకాణాలు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దీంతో కొంత మంది వ్యాపారులు అలర్ట్ అయ్యి పిల్లలను ఆయన కంట పడకుండా దాచినట్లు పలువురు పేర్కొన్నారు. ఎక్కడైనా పిల్లలు పనిచేస్తున్నట్లు గమనిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సబ్‌కలెక్టర్ కోరారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ సురేందర్‌ను ఆదేశించారు. ఆయన వెంట డీటీ సర్వర్‌పాషా, వీఆర్‌ఓ రాములు, సీఆర్‌పీ సత్యానారావు ఉన్నారు. అనంతరం తాళ్లగడ్డలోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ ఏర్పాటు చేయకపోవడంపై హెచ్‌డబ్ల్యూఓ శ్రీలతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల హాజరు నమోదు పక్కాగా నిర్వహించాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. ఏపీఓ వసంతరావు, సారయ్యదొర, హెచ్‌ఎం చెంచయ్య పాల్గొన్నారు.


బడిబయటి పిల్లాడి వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

బేస్ క్యాంప్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

- విధుల నుంచి తొలగించడంతో ఆందోళన
- వివాదంగా మారిన 40 మంది సిబ్బంది తొలగింపు
- అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉద్రిక్తత


ఒంటిపై కిరోసిన్ పోసుకున్న అన్వర్

భూపాలపల్లి అర్బన్: విధుల నుంచి అకారణంగా తొలగించారని ఆవేదనకు గురై ఓ బేస్‌క్యాంపు ఉద్యోగి బుధవారం రాత్రి అటవీ శాఖ కార్యాలయం వద్ద ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. జిల్లా అటవీ శాఖ పరిధిలోని బేస్‌క్యాంప్‌ల్లో గత కొంత కాలంగా 120 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో డీఎఫ్ఓ రవికిరణ్ బుధవారం వారిలో 40 మందిని విధుల నుంచి తొలగించగా, మరి కొందరిని ఇతర ప్రదేశాలకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. దీంతో విధులు కోల్పోయిన, బదిలీ అయిన బేస్‌క్యాంపు సిబ్బంది నిరసన వ్యక్తం చేస్తూ తిరిగి తమను గతంలో పనిచేసిన చోట కొనసాగించాలని కోరుతూ జిల్లా అటవీ శాఖ కార్యాలయం ఎదుట బుధవారం రాత్రి ఆందోళనకు దిగారు. కాగా ఉద్యోగాన్ని కోల్పోయిన వారిలో ఒకరైన అన్వర్ తన ఒంటిపై కిరోసిన్ పోసుకున్నాడు. వెంటనే అక్కడున్న సహచరులు కిరోసిన్ బాటిల్‌ను లాక్కొని అన్వర్‌ను ఆస్పత్రికి తరలించారు. అనంతరం బేస్‌క్యాంపు సిబ్బంది కార్యాలయం ఎదుట భైఠాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో భూపాలపల్లి సీఐ వేణు ఆధ్వర్యంలో పోలీసులు తరలివచ్చి ఆందోళన విరమించాలని కోరారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ రవికిరణ్ మాట్లాడుతూ బేస్‌క్యాంపులో పనిచేస్తున్న కొందరు సిబ్బంది కలప స్మగ్లర్లకు సహకరిస్తున్నారని, మరికొందరు ఒకేచోట ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారని, మరికొందరు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు. దీంతో కొందరిని తొలగించడంతోపాటు మరికొందరిని బదిలీ చేయటం జరిగిందని వివరణ ఇచ్చారు.


సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ వేణు

సంక్షిప్తం

గౌడహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గాజుల కృష్ణగౌడును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ్యం ఆర్టికల్ 342 ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులను షెడ్యూల్ తెగలుగా గుర్తించాలని కోరారు.

సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ చేపట్టాలి

గోవిందరావుపేట: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పూర్తి స్థాయి కంప్యూటరీకరణ చేపట్టాలని జిల్లా సహకార అధికారి కే.దేవదాసు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, కంప్యూటరీకరణపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సమస్యలు ఎదరైతే తమకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట డీసీసీబీ బ్యాంకు సూపర్‌వైజర్ గణేష్, సంఘం సిబ్బంది సంపత్‌కుమార్, డైరెక్టర్ యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

ఆర్మీలో ఉద్యోగాల భర్తీకి ఉచిత శిక్షణ

భూపాలపల్లి: ఆర్మీలో ఉద్యోగాల భర్తీకి ఆర్మీ రిక్రూట్‌మెంట్ చెన్నై వారు ఉద్యోగాల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి చంద్రమౌళి బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర కులాలకు చెందిన నిరుద్యోగ యువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగానికి 17 సంవత్సరాల 6 నెలలు నుంచి 21 సంవత్సరాలలోపు ఉండి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. సోల్జర్ నర్సింగ్‌కు 17 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాలలోపు ఉండి, 168 సెంటిమీటర్ల ఎత్తు, ఛాతి 80 సెంటీమీటర్లు ఉండి గాలి పీల్చినప్పుడు 5 సెంటీమీటర్లు పెరగాలన్నారు. అలాగే ఇంటర్‌లో బైపీసీ పాసై ఉండాలన్నారు. సోల్జర్ టెక్నికల్ ఉద్యోగానికి 17 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాల లోపు ఉండి, ఛాతి 80 సెంటీమీటర్లు ఉండి గాలి పీల్చినప్పుడువ 5 సెంటీ మీటర్లు పెరగాలన్నారు. ఇంటర్మీడియట్ ఎంపీసీలో ఉత్తీర్ణులైనవారు అర్హులని తెలిపారు. సోల్జర్ క్లర్క్‌కు ఇంటర్మీడియట్ సీఈసీ, హెచ్‌ఈసీ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఆసక్తి గల యువకులు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని ఉన్నవారు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీలు, సంబంధిత విద్యార్హతల జిరాక్స్‌లతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో సెప్టెంబర్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు భూపాలపల్లిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో అందజేసి పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9705109981, 7702224650 నంబర్లకు ఫోన్ చేయాలని చంద్రమౌళి సూచించారు.

లక్ష్యం ఒక్కటైనా వారు ఎంచుకున్న రంగాలు వేరు.. అంకితభావంతో ముందుకు వెళ్తున్న ఆ ఇద్దరికి వరుస అవార్డులు వరిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి.

ఆదర్శం.. అంకితభావం

- హరితహారం, ఉపాధి హామీ అమలులో విశేష కృషి
- రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న ప్రభుత్వ అధికారి శేఖర్‌రెడ్డి, రాజకీయ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి

సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శేఖర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి (ఫైల్)





నర్సంపేట : మొక్కలు నాటడమే కాదు..నాటిన మొక్కలను సంరక్షించాలి.. అప్పుడే భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుం దని భావిస్తూ.. దానిని ఆచరిస్తూ.. పర్యావరణ హితమే తమ అభిమతంగా కష్టపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అడవుల సంరక్షణ, అభివృద్ధికి తమవంతు చేయూతనిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహా రం పథకం విజయవంతం కావడానికి కృషి చేస్తున్నారు. వా రే వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన టీఆర్‌ఎస్ నేత పెద్ది సు దర్శన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి హరితమిత్ర అవార్డులు రెండు సంవత్సరాలు లభించగా డీఆర్డీఓ శేఖర్‌రెడ్డికి గత సంవత్సరం జా తీయ స్థాయిలో ఉపాధిహామీ అవార్డును అందుకున్నారు. దీంతోపాటు హరితహారంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వలన హరితమిత్ర అవార్డులు పొందారు.

‘ఉపాధి’లో జాతీయ, హరితహారంలో స్టేట్ అవార్డులు..

డీఆర్డీఓ రూరల్ జిల్లా పీడీగా కొనసాగుతున్న ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి విధి నిర్వాహణలో అంకితభావం చూపిస్తూ ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తూ అవార్డులను సొంతం చేసుకుంటున్నాడు. నల్లగొండ జిల్లా బాపట్లబావి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి కోటిరెడ్డి, లక్ష్మమ్మ దంపతుల కుమారుడు శేఖర్‌రెడ్డి. 1968లో జన్మించి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎంటెక్ పూర్తి చేసాడు. 1991లో అగ్రికల్చరల్ ఇంజనీర్‌గా రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగం సంపాదించి ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతున్నాడు. రూరల్ జిల్లా పీడీగా 2015 ఫిబ్రవరి 29న బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల్లో 2.55 కోట్ల మొక్కలను నాటించడమే కాకుండా వాటిని సంరక్షించడం బాధ్యతగా భావించాడు. దీంతో ఉద్యోగుల కేటగిరిలో హరిత మిత్రగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. గతంలో 2015–16 సంవత్సరంలో ఉపాధిహామీలో రాష్ట్ర స్థాయిలో నేషనల్ అవార్డు వరించింది.

కోటి మొక్కలతో ‘పెద్ది’ రాష్ట్రంలో అగ్రస్థానం..

నర్సంపేట నియోజకవర్గంలో హరితహారం విజయవంతం చేయడానికి సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి కోటి మొక్కలను నాటించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచాడు. పోడు భూముల్లో హరితహారం కులవృత్తులకు, రైతులకు ఉపయోగపడే పలు రకాల మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పీపుల్స్ రిప్రజెంటేటివ్ కేటగిరిలో సుదర్శన్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పెద్ది రాజిరెడ్డి, అమృతమ్మ దంపతుల కుమారుడైన పెద్ది డిగ్రీ పూర్తి చేసాడు. 1991లో యూత్ క్లబ్ అధ్యక్షుడిగా రాజకీయ అరంగేట్రం చేసి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగాడు. 2001లో నల్లబెల్లి జెడ్పీటీసీగా గెలుపొంది ప్రజాప్రతినిధిగా కొనసాగాడు. 2003 నుంచి 2013 వరకు 10 సంవత్సరాల కాలంపాటు ఉమ్మడి జిల్లా టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగి రాష్ట్ర ముఖ్యమంత్రికి సన్నిహితుడిగా ముద్రపడింది. నియోజకవర్గంలో విలువైన మొక్కలను నాటించేందుకు ఆంధ్రాప్రాంతం నుంచి పలు రకాల మొక్కలను నియోజకవర్గానికి తెప్పించి సీఎం కేసీఆర్ చేత ప్రశంసలు పొందాడు.

అవార్డుతో బాధ్యత పెరిగింది..



ప్రభుత్వం ఇచ్చిన హరిత మిత్ర అవార్డుతో విధి నిర్వహణలో మరింత బాధ్యత పెరిగింది. డివిజన్‌లో హరితహారం విజయవంతంగా నిర్వహించడం, అభివృద్ధిని గుర్తించి ప్రభుత్వం హరిత మిత్ర అవార్డు ఇచ్చింది. ఉద్యోగుల సహకారం తోటి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజల సహకారంతో హరితహారంలో ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాం. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని మొక్కలు నాటించి వనసంపదను అభివృద్ధి చేస్తాం.

- పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయీస్ చైర్మన్

సంతోషంగా ఉంది..



వన సంరక్షణకు చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హరితమిత్ర అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉంది. విధి నిర్వహణలో ప్రజలకు, ప్రకృతికి సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. అమ్మ జన్మనిస్తే..అడవి బతుకునిస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన హరితమిత్ర అవార్డు స్ఫూర్తితో అడవులను అభివృద్ధి చేయడానికి మరింత కృషి చేస్తా.

- ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి, డీఆర్డీఓ



‘బొగత’ లో విదేశీయుల ఆటా..పాటా

వాజేడు(భద్రాచలం): బొగత జలపాతం దేశ విదేశాల్లో అద్భుత జలపాతంగా పేరుగాంచింది. బుధవారం జలపాతానికి ఇద్దరు విదేశీయులు వచ్చారు. జలపాతం నీటిలో స్నానాలను చేసి ఆనందించారు. లండన్ నుంచి వచ్చిన వీరు బొగత జలపాతంలోని అందాలను వీక్షించి ఎంతో ఆహ్లాదాన్ని పొందారు.

షూటింగ్ సందడి

నటీనటులతో పాట చిత్రీకరణ



నీటిని మోసుకొస్తూ..



స్నానాలు చేస్తూ..



పాటను చిత్రీకరిస్తున్న దృశ్యం




బిందెలతో నీళ్లు తెస్తూ..

వాజేడు(భద్రాచలం): బొగత జలపాతం పర్యాటకులను కనువిందు చేయడమే కాదు.. సినిమా షూటింగ్‌లకు అడ్డాగా మారింది. బుధవారం వర్ధమాన నటీనటులతో ‘‘సరోవరం’’ సినిమాకు సంబంధించిన ఒక పాటను చిత్రీకరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద గూడెంలో ఉండే పల్లె పడుచులకు సంబంధించిన పాటను చిత్రీకరించారు. బొగత జలపాతంలో స్నానాలు చేసి బిందెలతో నీటిని తెచ్చే సమయంలో పాటను చిత్రీకరించారు. ఈ సినిమాలో హీరోగా విశాల్, హీరోయిన్‌గా ప్రియాంక నటిస్తుండగా హీరోయిన్ ప్రియాంకతో పాటు కొంత మంది బృందంతో ఈ పాటను తీశారు. పాట చిత్రీకరణ జరుగుతున్నంతసేపు పర్యాటకులు షూటింగ్‌ను చూస్తుండిపోయారు. చిత్ర దర్శకుడు మారపల్లి సురేష్, నిర్మాత శైలజ, ఛత్రపతి ఫేం శేఖర్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలపాతం చాలా బాగుందని ఇక్కడ సరోవరం చిత్రానికి సంబంధించిన పాట చిత్రీకరించడం అదృష్టమన్నారు. ఇప్పటి వరకు 90 శాతం షూటింగ్ పూర్తైనట్లు తెలిపారు. జూలై 27న అనువంశీల ప్రేమకథ సినిమా పాట షూటింగ్‌ను కూడా ఇక్కడే చిత్రీకరించారు.


> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు



పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం



ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.

కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

ధాన్యానికి రికార్డు స్థాయి ధర

- క్వింటాలుకు రూ.2,525

కేసముద్రం(మహబూబాబాద్): కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం సన్నరకం పాత ధాన్యానికి (సాంబ) రికార్డు స్థాయిలో గరిష్ట ధర రూ.2,525 పలికింది. 2014 సెప్టెంబర్‌లో సన్నరకం ధాన్యానికి గరిష్టంగా రూ.2561 పలకగా తర్వాత రూ.2200 వరకు వచ్చింది. రెండు రోజుల క్రితం గరిష్ట ధర రూ. 2415, రూ. 2485 పలుకగా, బుధవారం ఏకంగా క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.2525, కనిష్ట ధర రూ.1651 పలికింది.

కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు జానారెడ్డి పరామర్శ



కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీఎల్పీ నేత జానారెడ్డి

వరంగల్: ప్రముఖ పారిశ్రామిక వేత్త అశోక్ హోటల్ అధినేత కృష్ణారెడ్డి మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వరంగల్‌కు వచ్చి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సౌలభ్యం కోసం నిజాం ప్రభుత్వ సమయంలో బస్సులు నడిపిన మహా వ్యక్తి అన్నారు. ఆయన వెంట నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీలు బలరాంనాయక్, రామసహాయం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాసరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, వరద రాజేశ్వర్‌రావులు ఉన్నారు.

ప్రజాఉద్యమాలపై అణచివేత వద్దు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పౌర హక్కుల సంఘం నాయకులు

హన్మకొండ: ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం అణచివేత దోరణి వీడాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అనంతుల సురేష్, ప్రధాన కార్యదర్శి పెంట రమేశ్‌చందర్ డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాల అణచివేతపై సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో జరుగనున్న సదస్సుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం హన్మకొండలోని కాళోజీ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాప్తంగా అణచివేత సాధనంగా సెక్యులర్ భావాలను కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజారాం, దాడబోయిన రంజిత్, కోర్నేల్, సంజీవ్, జౌబాలి పాల్గొన్నారు.

మంచి పరిశోధనలు గుర్తించాం

- న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్
- కేయూలో ముగిసిన పర్యటన
- నివేదిక ప్రతి కేయూ వీసీకి అందజేత



న్యాక్ పీర్ కమిటీ రూపొందించిన నివేదిక ప్రతిని కేయూ వీసీ సాయన్నకు అందజేస్తున్న చైర్మన్ వీసీ ప్రొఫెసర్ గౌతమ్



న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ గౌతమ్‌ను సన్మానిస్తున్న కేయూ వీసీ సాయన్న, రిజిస్ట్రార్ పురుషోత్తం

కేయూ క్యాంపస్: వెనకబడిన ప్రాంతంలో ఉన్న కేయూలో మంచి పరిశోధనలు జరగుతున్నాయన్నాదే గుర్తించామని, కేయూకు మంచి ఉజ్వల భవిష్యత్ ఉందని న్యాక్ పీఆర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్ చెప్పారు. బుధవారం చివరి రోజు సందర్భంగా తాము వివిధ విభాగాల సందర్శనర పరిశీలన సందర్భంగా విభాగాల అధిపతులు ప్రజెంటేషన్స్ ఎక్స్‌లెన్స్‌గా ఉన్నాయని అభినందించారు. సమస్యలను, లోపాలను అధిగమించేందుకు వీసీ నాయకత్వంలో కృషి చేయాలని సూచించారు. మూడు రోజులుగా అన్ని విభాగాలను న్యాక్ పీర్ కమిటీ బృందంగా మేము కూలంకషంగా పరిశీలించి నిష్పక్షపాతమైన నివేదికను రూపొందించామన్నారు. కేంద్ర ప్రభుత్వం, యూజీసీ వంటి సంస్థల నుంచి బాగా నిధులు కేయూకు వచ్చే దిశలోనే తాము రెఫర్ చేశామ ని వెల్లడించారు. నివేదిక ప్రతిని కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్నకు అందజేశామని ఆయన చెప్పారు. కేయూ ఇంటర్నల్ క్వాలిటీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.కృష్ణమాచారి మాట్లాడారు. సమావేశంలో న్యాక్ పీర్ కమిటీ సభ్యులు డాక్టర్ కన్హాయ్య ఆహూజా, డాక్టర్ ఏవీ సింగ్ మద్నావత్, ప్రొఫెసర్ హెచ్‌పి పాండే, ప్రొఫెసర్ సంజీవ్‌పురి, ప్రొఫెసర్ వైకే గుప్తా, కన్వీనర్ ప్రొఫెసర్ గౌతమ్ సన్యా, కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె పురుషోత్తమ్, ప్రిన్సి పాల్స్, డీన్స్, వి భా గాల అధిపతులు, పరిపాలనాధికారులు, ఉ ద్యోగులు పాల్గొన్నారు. న్యాక్ 'ఏ' గ్రేడ్ కలిగిన కేయూకు మళ్లీ న్యా క్ ఏ గ్రేడ్ వస్తుందా లేదా న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ వస్తుందా అనేది తెలియలాంటే మరికొంతకా లం నిరీక్షణ తప్పదు. న్యాక్ టీం చైర్మన్ గౌతమ్ ఎగ్జిట్ మీటింగ్‌లో యూనివర్సిటీకి ఉ జ్వల భవిష్యత్తు ఉందని పరిశోధనలు బాగా జరగుతున్నాయని ప్రశంసించారు. అధ్యాపకులు, ఉద్యోగుల్లో మంచి గ్రేడ్ రానుందనేది చర్చగా మారింది.

న్యాక్ పీర్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ ఎన్‌సీ గౌతమ్‌ను బుధవారం క్యాంపస్‌లోని సెనేట్ హాల్‌లో కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న సన్మానించారు. శాలువా కప్పి పూలబొకే, మెమొంటోతో సత్కరించారు. అనంతరం క్యాంపస్‌లోని రాణిరుద్రమదేవి విగ్రహం వద్ద గ్రూప్ ఫొటో దిగారు.

ఏసీఓ వెంకన్నకు కన్నీటి వీడ్కోలు

నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ జనగామ జిల్లా అధ్యక్షుడు



మృతదేహంపై పూలమాల వేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్‌రాజ్

జనగామ: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మంగళవారం మృతి చెందిన జనగామ జిల్లా 'సాక్షి' ఏసీఓ బిసు వెంకన్నకు వరంగల్ ఆర్ఎం. రాంచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్ నివాళులర్పించారు. మృతుడి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో బుధవారం నిర్వహించిన అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ప్రకటించారు. పత్రికాభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంత్యక్రియల్లో సాక్షి ఏడీవీటీ, సర్క్యులేషన్ ఏసీఓ కిషన్, ఎస్ఆర్‌లు, జర్నలిస్టులు, ఏజెంట్లు, ప్రమోటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు యాదయ్య, లక్ష్మయ్య, అమృత్, ప్రవీణ్, ఉప్పలయ్య హాజరై వెంకన్నకు కన్నీటి వీడ్కోలు పలికారు.

వెంకన్న కుటుంబానికి 'పొన్నాల' పరామర్శ

సాక్షి, జనగామ: ప్రమాదవశాత్తు రైల్లో నుండి జారిపడి మృతి చెందిన 'సాక్షి' ఏసీఓ వెంకన్న కుటుంబాన్ని మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో పరామర్శించారు. వెంకన్న తల్లిదండ్రులకు, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో మృతి చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. బీద కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఫోన్ చేసిన వారిలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఖాకీ వివాదంపై ఇంటెలిజెన్స్ ఆరా...!

- సీపీ సుధీర్‌బాబును కలిసిన బాధిత కుటుంబం
- దర్జాగా ప్రభుత్వ వాహన వినియోగం
- మొదటి నుంచీ వివాదాలే...

వరంగల్ క్రైం: నగరంలో ఓ మహిళా పోలీసుస్టేషన్‌కు చెందిన ఆ అధికారి మొదటి నుంచి వివాదాస్పదుడే. చాలా కాలం పోలీసు ప్రత్యక్ష విధులకు దూరంగా కమిషరేట్ కార్యాలయంలో కంట్రోల్‌రూంలో పనిచేశాడు. మహిళలకు రక్షణ కల్పించే స్టేషన్ అది. న్యాయంకోసం వచ్చిన మహిళలను లోబర్చుకొని, ఏర్పచుకున్న అక్రమ సంబంధంలో భాగంగా మంగళవారం ఆ అధికారి సొంత వాహనంలో ఓ మహిళతో హసన్‌పర్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ వెంచర్‌కు వెళ్లాడు. బాధిత మహిళా కుటుంబ సభ్యులు ఆ కారును వెంబడించారు. ఇది గమనించిన ఆయన కారును రోడ్డు పక్కన మహిళతో సహా వదిలివేసి పరారయ్యాడు. ఈ క్రమంలో ఆయన్ని వెంబడించి దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. ఆ తర్వాతనే బాధిత మహిళతో పాటు కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి కమిషనర్ సుధీర్‌బాబును కలిసినట్లు తెలిసింది. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటానని సీపీ హామీ ఇచ్చినట్లు సమాచారం.

దర్జాగా వాహన వినియోగం...

పోలీసు స్టేషన్‌లో సిబ్బందితో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఉన్నత అధికారులు సెలవుపై వెళ్లాలని ఆదేశించటంతో సెలవుల్లో ఉన్న వివాదాస్పద అధికారి దర్జాగా ప్రభుత్వ వాహనాన్ని వినియోగిస్తున్నాడు. ఇది ని బంధలకు విరుద్ధమని పోలీసు ఉన్నతాధికారులే ధ్రువీకరి స్తున్నారు. అయినప్పటికీ సెలవుల్లో వాహనంను వినియోగించటంపై సదరు అధికారిపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

ఉన్నతాధికారులకు నివేదిక

వివాదాస్పదుడిగా పేరున్న ఆ అధికారి వ్యవహారంపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. సెలవుల్లో ఉన్నా దర్జాగా అతని అక్రమ కార్యకలాపాలు యథేచ్ఛగా సాగడం, అడ్డంగా మహిళతో దొరికిపోవటంతో వ్యవహారం మరోసారి సంచలనం సృష్టించింది. అధికారిపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిసింది.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- 9,10వ తేదీల్లో విలేకరులకు శిక్షణ తరగతులు
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



మాట్లాడుతున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

హన్మకొండ చౌరస్తా: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి తాను అహర్నిషలు కృషి చేస్తానని ప్రెస్అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ జర్నలిస్టు యూనియన్ చేయలేని అనేక సంక్షేమ కార్యక్రమాలను టీయూడబ్ల్యూజే చేసిందన్నారు. అందులో డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇప్పించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అక్రిడేషన్లు లేని జర్నలిస్టులకు సైతం హెల్త్‌కార్డులు అందిస్తామని చెప్పారు. కోర్టు వివాదంలో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వివాదంపై తీర్పు రాగానే, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్టులకు స్థలాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. విలేకరులకు వృత్తి నైపుణ్యం కోసం సెప్టెంబర్ 9,10 తేదీల్లో వరంగల్ లో శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, కొండల్‌రావు, దుంపల పవన్, జి.వెంకట్, యాంసాని శ్రీనివాస్, గోకారపు శ్యాం, పిన్న శివకుమార్, శంకర్‌రావు, ఎన్.రావు, సాగర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

హన్మకొండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంబడించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మందకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణను వెంబడించిన సంఘటనపై కేసు నమోదై 45 రోజులు గడుస్తున్నా పోలీసులు దుండగులను అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేశ్ మాదిగ, నాయకులు వేల్పుల సూరన్న, సోదా రామకృష్ణ వాల్మీకి, మంద రాజు, రాజారపు భిక్షపతి, కరుణ, విజయ్, సదన్న, సురేందర్, వెంకటస్వామి, క్రిష్టఫర్, రాజు, పవన్, శివ, మహేందర్, బుర్రి సతీష్, కలకోట గిరి, సందెల సంపూర్ణ, త్రివేణి, మేడి శైలజ, సందెల తిరుమల పాల్గొన్నారు.

'భగీరథ' పనులపై కడియం అసహనం

పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం

- కాంట్రాక్ట్ ఏజెన్సీ తీరుపై మండిపాటు
- త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- నూతన సంవత్సర కానుకగా భగీరథ నీరు..
- వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం
- 10లోపు చెరువుల్లో చేపలు వేయాలని సూచన



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లాలో నత్త నడకన నడుస్తుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అసహనం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారుల పని తీరు సరిగా లేదని మందలించారు. భగీరథ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ ఏజెన్సీల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎల్ఎండీ–వరంగల్ సెగ్మెంట్ పనులు చేస్తున్న జీవీకేఆర్ ఏజెన్సీ ప్రతినిధులు సరైన సమాధానం చెప్పకపోవడం, పనులు ఆలస్యం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మిషన్ భగీరథ, చేప పిల్లల పంపిణీ, రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు, పథకాల అమలు పురోగతిపై బుధవారం హన్మకొండ నక్కలగుట్టలోని నందన గార్డెన్స్‌లో ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా భగీరథ పథకం చేపట్టిన స్ట్రక్చర్ల నిర్మాణం, పైప్‌లైన్లు, రైలు, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద పనులను ఐదు సెగ్మెంట్ల వారీగా జిల్లా కలెక్టర్లను, భగీరథ ఇంజనీర్లను, ఏజెన్సీలను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ 2019లోపు ప్రతీ ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు అందించకపోతే ఓట్లు అడుగనని సవాల్ చేశారని గుర్తు చేశారు.



సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు

సమయ పాలన తెలియదా...

బుధవారం హన్మకొండ నందన గార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పినా ఉదయం 10.50 వరకు అధికారులు రాకపోవడంపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన తెలియదా..? అంటూ అధికారులను ప్రశ్నించారు.

పనుల వేగవంతానికి కృషి..

మిషన్ భగీరథ ఇంజనీరింగ్ చీఫ్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పనులు నెమ్మదిగా జరుగుతున్న చోట వాటిని వేగవంతం చేయడానికి, అనుకున్న సమయంలో పూర్తి చేయడానికి సంబంధిత ఏజెన్సీలతో సమావేశమై తగు ఆదేశాలిస్తానన్నారు. అలాగే పురాతన ట్యాంకులు తొలగించేందుకు, చర్యలు తీసుకుంటామని, ఇంటికి వచ్చే నల్లాలను వారి ప్రహరీ లోపలే ఉండేటట్లు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జనవరి నుంచి భగీరథ నీరు అందించాలి...

2019 జనవరి 1న నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. డిసెంబర్ మాసం లోగా పనులు పూర్తి అయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేసేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జనవరి మాసం నాటికి బల్క్ వాటర్ సప్లై చేసే విధంగా పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, చేపట్టిన పనుల పురోగతిపై, సమస్యల సాధనపై జిల్లా కలెక్టర్లు సంబంధిత ఇంజనీర్లతో వారానికి ఒకసారి సమీక్షించాలని సూచించారు. ఎమ్మెల్యేలు పదిహేను రోజులకోసారి సమీక్షించాలని, తాను ప్రతి నెల సమీక్షిస్తానని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో పర్యటించి అక్కడే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ సురేందర్‌రెడ్డిని ఆదేశించారు. పాలేరు, ఎల్ఎండీ–వరంగల్, ఎల్ఎండీ–పరకాల సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డికి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలోని ఆవాసాలకు నీరందించే ఎల్ఎండీ–వరంగల్ సెగ్మెంట్ పనులపై కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో పాటు, భగీరథ ఎస్ఈ యేసురత్నం, ఈఈ ఆనంద్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మెట్రో సెగ్మెంట్‌లోను ఇంకా పనులు పూర్తి చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కలెక్టర్లు వెళ్లి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేలు మాట్లాడుతూ...

వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ మిషన్ భగీరథకు సంబంధించి పనుల వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అలాగే నియోజకవర్గ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనం తదుపరి, చెరువులను శుభ్రపరచి చేపపిల్లలను వదలాలని సూచించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నిశాఖల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, పాత పైపులను తొలగించి కొత్తవి వేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే టి.రాజయ్య, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావులు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పురాతన ట్యాంకులను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పాత ట్యాంకులు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణం ప్రజలకు తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు ఎ.రమేష్ ఈ పథకం కింద చేయాల్సిన పనులపై పలు సూచనలు చేశారు.

రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలి..

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇప్పటికే రెవెన్యూ గ్రామాల్లో స్పష్టమైన టైటిల్ డీడ్ ఉన్న రైతుల వివరాలను ఎమ్మెల్యేలకు అందజేయాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామ, మండల రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని, సెప్టెంబర్ 10 నుంచి 14 వరకు కమిటీ సభ్యులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20018–19 సంవత్సరం నుంచి రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి అందించేందుకు ఈ కమిటీలు దోహదపడతాయన్నారు. రైతు సమన్వయ కమిటీల్లో రాజకీయాలకు అతీతంగా సభ్యులను ఎంపిక చేయాలని, వ్యవసాయంలో రాణిస్తున్న ఆదర్శ రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.

ప్రజాప్రతినిధుల సహకారం ఉండాలి..

మిషన్ భగీరథ పనుల్లో క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను తొలగించేందుకు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని మహబూబాబాద్ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ప్రభుత్వ విప్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు తొందరగా పూర్తి అయ్యేందుకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు పనుల్లో ఎక్కువగా గ్యాంగ్‌లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

నీరున్న ప్రతి చెరువులో చేప పిల్లలను వేయాలి...

జిల్లాలోని 50 శాతం నీరున్న ప్రతి చెరువులోను వచ్చే నెల 10వ తేదీలోగా చేప పిల్లలను వదిలే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. చేప పిల్లలు ఎదగడానికి కనీసం మూడు నెలలపాటు చెరువులో నీళ్లు ఉండాలని, దీన్ని దృష్టిలో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు.

ఏజెన్సీలను అప్రమత్తం చేస్తున్నాం..

వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులను పూర్తిస్థాయిలో త్వరిత గతిన గడువు తేదీలోగా పూర్తి చేసేందుకు సంబంధిత ఏజెన్సీలను అప్రమత్తం చేస్తున్నామని, జాతీయ రహదారి నుంచి పైపులైన్లు వెళ్లాల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతుందన్నారు. జనగామ కలెక్టర్ దేవసేన మాట్లాడుతూ జిల్లాలో 628 హ్యాబిటేషన్లకు గాను 578 హ్యాబిటేషన్లకు బల్క్ వాటర్ సప్లై చేశామని, 22 స్ట్రక్చర్స్ నిర్మాణం పూర్తైందని 1409.88 కిలోమీటర్ల పైప్‌లైన్ల పనులు పూర్తి అయ్యాయని వివరించారు. రైతు సమన్వయ కమిటీకి సంబంధించి 191 రెవెన్యూ గ్రామాల్లో 1బీ రికార్డులున్న 140621 రికార్డులకుగాను 80 శాతం సర్వే పూర్తి అయ్యిందని, కంప్యూటరైజేషన్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జి.పద్మ, ఎంపీ దయాకర్, శాసన మండలి సభ్యులు శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు శంకర్ నాయక్, రూరల్ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, భూపాలపల్లి కలెక్టర్ మురళి, వ్యవసాయ, మత్స్యశాఖ, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

ఏడుగురు ఏఓలకు అదనపు బాధ్యతలు

ఖమ్మం వ్యవసాయం: ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఏడుగురు వ్యవసాయాధికారులకు పొరుగు జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవసాయ డివిజన్లలో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో నలుగురు సహాయ వ్యవసాయ సంచాలకులు, ముగ్గురు వ్యవసాయాధికారులకు పొరుగు జిల్లాల్లో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఖమ్మంలోని రైతు శిక్షణా కేంద్రంలో పనిచేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు అంజమ్మను మహబూబాబాద్ జిల్లా గూడూరు వ్యవసాయ డివిజన్‌కు, మణిమాలను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వ్యవసాయ డివిజన్‌కు, ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఏడీ శ్రీనివాస్‌రెడ్డిని సిరిసిల్ల రాజన్న జిల్లా ఎల్లారెడ్డిపేట వ్యవసాయ డివిజన్‌కు, ఖమ్మం జిల్లా భూసార పరీక్షా కేంద్రంలో పనిచేస్తున్న స్వరూపారాణిని వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండ వ్యవసాయ డివిజన్‌లకు ఇన్‌చార్జిలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఖమ్మం రైతు శిక్షణా కేంద్రంలో వ్యవసాయాధికారులుగా పనిచేస్తున్న సీతారామిరెడ్డిని మహబూబాబాద్ జిల్లా గూడూరు డివిజన్ గంగారం మండలానికి, శ్రీనివాస్‌ను అదే డివిజన్‌లోని కొత్తగూడ మండలానికి, బీసీ ల్యాబ్‌లో పనిచేస్తున్న అనూషను వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మండలానికి ఇన్‌చార్జి వ్యవసాయాధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా.. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అధికారులను సుదూర ప్రాంతాల్లో అదనపు బాధ్యతలు అప్పగించటం పట్ల ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

4న కళాఉత్సవం- 2017

విద్యారణ్యపురి: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హన్మకొండలోని ప్రభుత్వం డైట్ కళాశాలలో సెప్టెంబర్ 4న కళా ఉత్సవం -2017ను నిర్వహించనున్నట్లు వరంగల్ అర్బన్ డీఈఓ ఎస్. శ్రీనివాసచారి, నోడల్ అధికారి డైట్ కళాశాల ప్రిన్సిపాల్ వి. రవికుమార్‌లు తెలిపారు. బుధవారం కళాఉత్సవం నిర్వాహణ పోటీల ఏర్పాటుపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఏక్ భారత్, శ్రేష్టా భారత్' అనే నినాదంతో సంగీతం, నృత్యం, నాటికలు, దృశ్యకళా, పెయింటింగ్, శిల్పం క్రాఫ్ట్‌లతో 8 మంది విద్యార్థుల బృందంతో పోటీలుంటాయన్నారు. ఆసక్తి గల వారు పాఠశాల నుంచి సెప్టెంబర్ 1లోగా ఎంట్రీలు పంపుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9959025730 నంబర్‌లో సంప్రదించాలన్నారు.



మన భూపాలపల్లి
సాక్షి జయశంకర్
గురువారం । ఆగస్టు । 31 । 2017

వెండి తెర



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

ప్రమాదకరంగా మూలమలుపు

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి–పరకాల ప్రధాన రహదారిలో ప్రమాదకర మలుపులున్నాయి.రంగాపురం,ఇస్సిపేట గ్రామాల్లో రెండు మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి.ఇప్పటికైనా అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి...



ఇస్సిపేట వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

ఏబీవీపీ రాష్ట్ర నాయకుడికి ఘననివాళి



మురళి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల: అనారోగ్యంతో మృతి చెందిన ఏబీవీపీ రాష్ట్ర నేత మురళికి మండల కేంద్రంలో బుధవారం బీజేపీ, ఏబీవీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో మురళి రాజీలేని పోరాటం చేశారన్నారు. ఎంతో మంది విద్యార్థులకు అండగా ఉంటూ వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. జిల్లా, మండల నాయకులు మైదం శ్రీకాంత్, నేపాలి రాకేష్, మంద ప్రశాంత్, అఖిల్, నాగరాజు, జగదీష్, సందీప్, బొమ్మ నవీన్, స్వామి, రఘుపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా ఓదెలు మాదిగ

చిట్యాల: మండలంలోని చల్లగరిగె గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు మాదిగ తెలిపారు. ఈ మేరకు గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా జేరిపోతుల ఓదెలుమాదిగ, ప్రధాన కార్యదర్శిగా కలికోట తిరుపతి , ఉపాధ్యక్షుడిగా దూడపాక మహేందర్, సహాయ కార్యదర్శిగా సిరిపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శిగా సిరిపెల్లి సారయ్య, కోశాధికారిగా సిరిపెల్లి మురళికృష్ణ, ప్రచార కార్యదర్శిగా ఇంజపల్లి శైలేందర్‌లు ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జపల్లి శ్రీను, గుర్రపు రాజమౌళి, పాల్గొన్నారు.

ఘనంగా కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల: బీజేపీ రాష్ట్ర నాయకురాలు చందుపట్ల కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బర్త్‌డే కేక్‌ను కట్ చేసారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్‌గౌడ్, జిల్లా నాయకులు అల్లం రవీందర్, చేరాల సదానందం, మండల నాయకులు గజనాల రవీందర్, నేపాలి రాకేష్, గాజర్ల నాగరాజు, దినేష్, తూముల జగదీష్, కండె సందీప్, పొలంపల్లి సదానందం, అజయ్, పిట్టల నాగరాజు, పాల్గొన్నారు.

ఇప్పలపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మొగుళ్లపల్లి: మండలంలోని అకినపల్లి గ్రామ పంచాయతీ శివారు ఇప్పలపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దూడపాక రాజేశం, పోషయ్య, తిరుపతి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

గణపురం: గణపురం మండలంలోని కర్కపల్లి గ్రామానికి చెందిన వీరగాని గోపి (37) అనే గీత కార్మికుడు ప్రమాద వశాత్తు తాటి చెట్టుపై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో గోపికి కాలు విరిగిందన్నారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం హన్మకొండకు తరలించారు.

ముదిరాజ్‌ల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

రేగొండ: ముదిరాజ్‌ల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం మండలంలోని చెన్నాపురం, కొడవటంచ గ్రామాల్లో రూ. 20 లక్షలతో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా జగ్గయ్యపేట శివారు గ్రామమైన రామగుండాలపల్లికి వెళ్లే రోడ్డును గత పాలకులు పూర్తి చేయలేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు రాగా రెండు నెలల్లో రోడ్డు నిర్మాణంతో పాటు బస్సు సౌకర్యం కల్పించి అదే బస్సులో ప్రయాణం చేసి తీరుతానని గ్రామస్తులకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు తహసీల్దార్ శ్రీరాం మల్లయ్య, ఎంపీడీఓ తనుగుల రమేష్, టీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు సిరికొండ క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, పున్నం రవి, మైస భిక్షపతి, మటిక సంతోష్, బలేరావు మనోహర్‌రావు, గ్రామ నాయకులు పల్లెబోయిన భిక్షపతి, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సభ్యులు స్వాతి, బాబురావు, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్

చిట్యాల: సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుంచి ఉద్యోగులు తలపెట్టనున్న సామూహిక సెలవు ఉద్యమానికి పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరగంటి రవీందర్, మండల అధ్యక్షుడు కుసునపు కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ కార్యకర్తల సమావేశం జరిగింది. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి హన్మంతు, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాము, మండల కార్యదర్శి దేవేందర్, నాయకులు మురళి, మహిళా ఉపాధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి, నరేందర్, కార్తీక్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

టేకుమట్ల: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మండల రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ ఆడెపు సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలలో బాధ్యులు నాగేశ్వర్, నరేందర్, తిరుపతి, బషీర్, వెంకటస్వామి, కొంరయ్య, కుమారస్వామి, సుష్మీత, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేత

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ అశోక్‌కుమార్‌కు సాక్షర భారత్ మండల మరియు గ్రామ కోఆరినేటర్లు రాష్ట్ర సాక్షరభారత్ యూనియన్ పిలుపు మేరకు నిరవధిక సమ్మె నోటిసును అందజేశారు. గత 7 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమకు సరైన గుర్తింపు రావడం లేదని వాపోయారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గోలి కిషన్‌రెడ్డి, అన్ని గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్యకర్తలు

ఆంధ్రా ఉద్యోగులను వారి స్వస్థలాలకు పంపాలి

గణపురం: తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చిన పదోన్నతులు రద్దు చేయవద్దని, ఆంధ్రా ఉద్యోగులను వెంటనే వారివారి స్వస్థలాకు పంపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీఎస్‌పీఈఏ) ఆధ్వర్యంలో కేటీపీపీ ప్రధాన గేటు ముందు ఇంజనీర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజైన బుధవారం కొనసాగాయి. ఈ సందర్భంగా టీఎస్‌పీఈఏ బ్రాంచి సెక్రెటరి మల్లయ్య మాట్లాడుతూ స్థానికేతరులైన ఆంధ్రా ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకుండా వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఇంజనీర్లు సంతోష్, నరేష్, రామకృష్ణ, చంద్రశేఖర్, సుజిత్, తిరుపతి పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఇంజనీర్లు

ఇంటర్వ్యూ

అడిచర్ల శ్రీనివాస్, కమ్యూనికేషన్ సెల్ కో-ఆర్డినేటర్
అంశం: సింగరేణి సంస్థ-కార్మిక సంబంధాలు



కోల్‌బెల్ట్:

ప్రశ్న: కమ్యూనికేషన్ సెల్ ఏ విధంగా పని చేస్తుంది?

జవాబు: నిత్యం సింగరేణి సంస్థలో చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పని చేయటం జరుగుతుంది. సంస్థ చేపట్టే సామాజిక కార్యక్రమాలను కార్మిక కుటుంబాలకు అందించి చైతన్యవంతులను చేస్తాం. సింగరేణి సంస్థ చేపట్టే కార్యక్రమాలకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయటంతో పాటు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వారధిగా కమ్యూనికేషన్ సెల్ పని చేస్తుంది. అంతే కాకుండా సంస్థ చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని తీసుకుంటాం.

ప్రశ్న: చేపట్టిన కార్యక్రమాలను ఏ విధంగా ప్రచారం చేస్తారు?

జవాబు: ఏరియాలో దిన పత్రికలు, స్థానిక చానల్‌ల ద్వారా ప్రచారం నిర్వహిస్తాం. సింగరేణి సంస్థ చేపట్టే కార్యక్రమాలను జీఎం కో–ఆర్డినేషన్‌కు, సింగరేణి స్రవంతికి వివరాలను పంపటంతో ప్రచురించుటకు వీలు కలుగుతుంది.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?

ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొంఢేరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్-ఉల్-యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో-గ్రీక్ 2) ఇండో-ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హ్యుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హ్యుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి-యూ-కి 4) ఫో-కో-కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హ్యుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ

ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K.V. Gnana Kumar

Director, DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Special Awareness

Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI b) Ministry of MSME
   c) SIDBI d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4 b) 3 c) 2
   d) 5 e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1 b) 2 c) 3
   d) 5 e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3 b) 4 c) 6 d) 7 e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company b) Firm
   c) Person d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai b) Kolkatta
    c) Mumbai d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh b) 150 Lakh
    c) 200 Lakh d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential b) Recoverable
    c) Resident d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India
16. The present chairman of the US Federal Reserve is:
    a) Alan Greenspan
    b) Gordon Brounes
    c) Janet Yellen d) George Bush
    e) Ben Bernanke
17. The name of Microsoft Corporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
    a) Aadhar b) Saksham
    c) Swadhan d) Shakthi
    e) Pradhan
18. The Demutualisation Ordinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
    a) Operations of foreign mutual funds in India
    b) Rules and regulations for issue of different securities in the capital market
    c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
    d) Process of converting paper based securities into electronic form
    e) Only a & b

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజం!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సెప్టెంబర్ 1 నుంచి 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

దరఖాస్తు గడువు నేటితో పూర్తి

హన్మకొండ చౌరస్తా: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా...ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్ లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా... ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగల గడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇం గ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి' ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న 'సాక్షి' ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా... స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్ఛారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామర్‌పైనా అవగాహన కలిగిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీరియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారి కి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ : 01-09-2017
వేళలు : సాయంత్రం 5-00 గం॥ల నుంచి 7-00 గం॥ల వరకు
కోర్సు ఫీజు : రూ. 3,900
వివరాలకు ఫోన్ నంబర్ : 96035 33300, 95055 14424
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ)లో
లేదా sakshiedge@gmail.comకు మెయిల్ చేయొచ్చు.

Classes at : SHINE HIGH SCHOOL,
Near Life Line Hospital,, Old Bus Depot Road,
Ramnagar, Hanamkonda.

Registration at : SAKSHI CITY OFFICE,
Advocates Colony-1,
Near S.R. Womens Degree College, Hanamkonda.

సీపీ బాటలో పయనిద్దాం

- కేంద్ర కమిటీ సభ్యురాలు టాన్యా పిలుపు
- ఘనంగా చంద్ర పుల్లారెడ్డి శతజయంతి వేడుకలు
- ములుగులో భారీ ర్యాలీ, సభ





ర్యాలీ నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు, సభలో మాట్లాడుతున్న టాన్యా

ములుగు: విప్లవోద్యమ వేగుచుక్క, గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ దళపతి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి (పెద్దన్న) చూపించిన బాటలో పయనిద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యురాలు టాన్యా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని డీఎల్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి శతజయంతి వేడుక సభను నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 50 సంవత్సరాల వయస్సులో కూడా విప్లవ సహచరులతో కలిసి ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో ఉద్యమాన్ని బలోపేతం చేశారన్నారు. ఆయన నేతృత్వంలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అటవీ ప్రాంతాలు భారత విప్లవోద్యమాలకు కేంద్ర బిందువుగా విలసిల్లిన రోజులను గుర్తు చేశారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఉన్నత చదువులను, తన ఎమ్మెల్యే పదవిని కూడా వదులుకొని పీడిత వర్గాలను ఏకం చేస్తూ ఆదివాసీ ప్రజల కష్టాల్లో సీపీ పాలుపంచుకున్నారన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రాంతాల్లో సుమారు 3 లక్షల ఎకరాల భూములను ఆదివాసీ, దళిత గిరిజనులకు అందించిన ఘనత చంద్ర పుల్లారెడ్డికే దక్కిందన్నారు. మండల కేంద్రంలో శతజయంతి సందర్భంగా నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, డివిజన్ కార్యదర్శి నున్నా అప్పారావు, నాయకులు రాజన్న, ఎలకంటి రాజేందర్, కృష్ణ, దయాకర్, ప్రతాప్‌రెడ్డి, తోటకూరి రాజు, తిరుపతి, చెట్టబోయిన సారంగం, సమ్మయ్య, బొమ్మెడ సాంబయ్య, నర్సింహరావు, పీడీఎస్‌యూ నాయకులు గుర్రం అజయ్, అనిల్, వెంకటస్వామి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి అప్పయ్య

వెంకటాపురం(కె)(భద్రాచలం): సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య అన్నారు. వెంకటాపురం మండలంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వైద్యశాలను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ 75 శాతం వరకు పూర్తయ్యిందన్నారు. సెప్టెంబర్ 25 నాటికి నూరు శాతం పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో 1,61,303 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1,22,000 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. జిల్లాలో మలేరియా కేసులు ఎక్కువగా తాడ్వాయి, పలిమెల, ఎదిర వైద్యశాలల పరిధిలో ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. వెంకటాపురం, ఎదిర వైద్యశాలల్లో సిబ్బంది కొరత ఉందని త్వరలోనే సిబ్బంది నియామకంతోపాటు వైద్యాధికారులను కూడా నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట అడిషనల్ డీఎంహెచ్‌ఓ క్రాంతి కుమార్, వైద్యాధికారి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాటాలు

- టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ నాయకుడు జాన్‌వెస్లీ

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి టీమాస్ ఫోరం పోరాట కార్యక్రమాలను కొనసాగిస్తుందని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు జాన్‌వెస్లీ వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సన్నాహక సమావేశం పట్టణంలోని కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి బొట్ల చక్రపాణి అధ్యక్షత వహించగా జాన్‌వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూలై 4న దొడ్డి కొంరయ్య వర్ధంతి రోజున తెలంగాణ సామాజిక, ప్రజా సంబంధాల ఐక్య వేదిక(టీమాస్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది త్యాగాలతో సిద్ధించగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంబీసీ, ప్రజాసంఘాలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందన్నారు. దేశంలో, రాష్ట్రంలో కుల ఆధిపత్యంతోపాటు అనేక రంగాల్లో సమానత్వం కొరవడిందన్నారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులు బందు సాయిలు, అంబాల చంద్రమౌళి, జి.రమేష్, ఎ.రమేష్, ఎం.కుమార్, రమాదేవి, బి. కుమారస్వామి, సంపత్, వెంకన్న, శరత్‌కుమార్, నర్సయ్య, భార్గవ్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామికంగా లేని ప్రజాభిప్రాయ సేకరణ

- మేడిగడ్డ ప్రాజెక్టు కింద రిజిస్ట్రేషన్ విలువను మార్చాలి
- రైతు సమన్వయ కమిటీలను ఎన్నికల పద్ధతిలో ఏర్పాటు చేయాలి
- మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

కాళేశ్వరం(మంథని): రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న కాళేశ్వరం(మేడిగడ్డ) ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రజాస్వామికంగా లేదని మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం ఆయన జయశంకర్ జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని దేవస్థానం సింగరేణి వసతి గృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ, కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల, సిరిపురం, గోలివాడలో నిర్మిస్తున్న బ్యారేజీలు, పంప్‌హౌస్‌ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల భూమి రిజిస్ట్రేషన్ విలువను పెంచి, 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, కేవలం రీడిజైన్‌కు వ్యతిరేకమన్నారు. పెద్దపల్లి సభలో 300 మంది రైతులపై అన్యాయంగా పెట్టిన కేసులను పోలీసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతు సమన్వయ కమిటీలను ఎన్నికల ద్వారా నియమించాలన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ భూనిర్వాసితులు తమ భూమికి పరిహారం అధికారులు ఇవ్వడం లేదని మొరపెట్టుకున్నారు. శ్రీధర్‌బాబు ఆర్డీఓ వీరబ్రహ్మాచారికి, తహసీల్దార్ సాంబమూర్తితో మాట్లాడి త్వరగా రీసర్వే చేసి పరిష్కారం చేయాలని తెలిపారు. అంతకు ముందు శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీఫ్లోర్ లీడర్ చల్లా నారాయణరెడ్డి, ముత్తారం జెడ్పీటీసీ చొప్పరి సదానందం, మహదేవపూర్ సర్పంచ్ కోట రాజబాబు, జావ్వాజీ తిరుపతి, విలాస్‌రావు, మాజీ జెడ్పీటీసీలు చల్లా తిరుపతి, సమ్మయ్య పాల్గొన్నారు.

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

నేడు శిక్షణ తరగతుల ప్రారంభం

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆసక్తి గల మహిళలు నేరుగా శిక్షణ కేంద్రం వద్ద డబ్బులు చెల్లించి తరగతులకు హాజరుకావొచ్చు. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వైర్డ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

వేజ్‌బోర్డుపై సందిగ్ధం

- బుధవారం రాత్రి వరకు రాంచీలో కొనసాగిన చర్చలు
- కొత్తగా ఏడు రోజుల పనివిధానం ప్రతిపాదించిన యాజమాన్యం
- ససేమిరా అంటున్న జాతీయ కార్మిక సంఘాలు

తొమ్మిదో వేతన ఒప్పందం 01-07-2011 తేదీ నుంచి 30-06-2016వ తేదీ వరకు అమలు జరిగింది. కార్మికుల, ఉద్యోగుల వేతనాలు 25 శాతం పెంచి చెల్లించారు. 01-07-2016వ తేదీ నుంచి పదో వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉంది.

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న గని కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల పెంపు విషయంలో సందిగ్ధం నెలకొంది. పదో వేతన ఒప్పందం అమలు కోసం జాతీయ కార్మిక సంఘాలు, కోలిండియా యాజమాన్యం మధ్య ఇప్పటి వరకు జైపూర్, కేరళ, ఢిల్లీ, కోల్‌కతా రాంచీలలో ఎనిమిది సార్లు చర్చలు జరిగాయి. అన్నిసార్లూ అర్ధంతరంగానే ముగిశాయి. ఇప్పటి వరకు చర్చించిన అంశాలపై డ్రాఫ్ట్ తయారు చేసి కార్మిక సంఘాల ముందు ఉంచారు. దీనికి జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్‌లు అంగీకరిస్తే ఈ నెల 31న(నేడు) పదో వేతనం ఒప్పందం కుదరనుంది.

యాజమాన్య వైఖరిపై కార్మిక సంఘాల ఆగ్రహం

ఏడు రోజుల పనివిధానం అమలు చేయాలని ప్రయత్నిస్తుండగా జాతీయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కార్మిక సంఘాల డిమాండ్లు అంగీకరించాలంటే, ఈ విధానానికి ఒప్పుకోవాలని ముడి పెడుతోంది. యాజమాన్యం పట్టు వీడకపోతే కార్మిక సంఘాలు ఒప్పందానికి అంగీకరించని పరిస్థితి నెలకొంది. ఏడో రోజుల పనివిధానమంటే శ్రమ దోపిడేనని, అవసరమైతే సమ్మెకు దిగుతామని కొన్ని జాతీయ కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నెల 24, 25 న జరిగిన చర్చల్లో ప్రధానంగా ఏడు రోజుల పని విధానం, ఇంటి కిరాయి, అటెండెన్స్ బోనస్, అండర్‌గ్రౌండ్ అలవెన్సును వాస్తవ హాజర్లతో ముడిపెట్టడం వంటి పలు అంశాలను జాతీయ సంఘాలు అంగీకరించలేదు. ఏడు రోజుల పని విధానం ఒప్పుకుంటే కంపెనీకి రూ. 1100 కోట్లు మిగులుతాయని, అటువంటి క్రమంలో 20 శాతం ఎంజీబీని ఇవ్వగలమని యాజమాన్యం వెల్లడించగా యూనియన్‌లు నిరాకరించాయి. యాజమాన్యం దీంతో ఈనెల 29, 30వ తేదీల్లో మరో మారు డ్రాఫ్ట్ కమిటీ సమావేశం రాంచీలో నిర్వహించింది. చర్చల వివరాలు ఇంకా తెలియరాలేదు. డ్రాఫ్ట్ కమిటీలో తయారు చేసిన డిమాండ్లపై తుది చర్చల అనంతరం కోల్‌కతాలో ఈనెల 31న జేబీసీసీఐ సమావేశం నిర్వహించి 10వ వేతన ఒప్పందంపై పూర్తిస్థాయి ఎంఓయూ నిర్వహిస్తామని కోల్ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది.

జాతీయ సంఘాల ప్రధాన డిమాండ్లు

1. కనీస వేతనం 50 శాతం పెంపు
2. ఇంక్రిమెంట్ రేటు 6 శాతం పెంపు
3. డీఏ 100 శాతం న్యూట్రలైజేషన్
4. అండర్‌గ్రౌండ్ అలవెన్సు పెంపు
5. ఇంటి అద్దె పెంపు కొత్త బేసిక్‌పై 10 శాతం పెంపు
6. లీవుల పరిమితిని పెంచాలి
7. ఎల్‌టీసీ, ఎల్‌ఎల్‌టీసీల పెంపు
8. వలంటరీ రిటైర్‌మెంట్ స్కీం కొనసాగింపు
9. 40 శాతం పెన్షన్ పెరుగుదల
10. గ్రాట్యూటీపై సీలింగ్ రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంపు
11. రిటైర్డ్ కార్మికులకు మెడికల్ సదుపాయం
12. నూతన భూగర్భ గనుల ఏర్పాటు
13. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను పెంచి పర్మనెంట్ చేయాలి.

ఇప్పటివరకు చర్చించిన అంశాలపై డ్రాఫ్ట్ నోటు ఇలా..

- 10వ వేతన ఒప్పందం 01.07.2016 నుంచి ఐదేళ్ల పాటు కొనసాగుతుంది.
- 9వ వేతన ఒప్పంద కాలంలో ఉన్న వారందరికి దీని పరిధిలోకి వస్తారు.
- కనీస పెరుగుదల 30.06.2016న ఉన్న బేసిక్+ఎస్‌డీఏ+వీడీఏ+10 శాతం అటెండెన్స్ బోనస్ మీద 20 శాతం ఉంటుంది.
- 100 శాతం డీఏ న్యూట్రలైజేషన్ చేస్తారు.
- యాన్యువల్ ఇంక్రిమెంట్ బేసిక్ వేతనం మీద 3 శాతం ఉంటుంది.

అలవెన్సులు.

ఎ)అండర్ గ్రౌండ్ అలవెన్సు: 30.06.2016 ఉన్న బేసిక్ మీద 12.5 శాతం లెక్కించి దాని మీద 20 శాతంకలిపి వచ్చిన అమౌంట్ ఫ్రీజ్, అదేఅమౌంట్‌ను 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

బీ)స్పెషల్ అలవెన్సు 4శాతం: 01.07.2016న ఉన్న బేసిక్ మీద 4 శాతం లెక్కించి వచ్చిన అమౌంట్‌ను ఫ్రీజ్ చేసి అదే మొత్తం 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

సీ)ఇంటి కిరాయి: రూరల్ ఏరియాలో 2శాతం 01.07.2016లో ఉన్న బేసిక్ మీద లెక్కించి ఫ్రీజ్ చేసి అదే మొత్తం 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

డీ) స్పెషల్ డియర్‌నెస్ అలవెన్స్: బేసిక్ మీద 1.795 శాతం ఉంటుంది.

ఈ) ఇతర అలవెన్సులు 30.06.2016న ఏవిధంగా ఉన్నాయో అదే విధంగా 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

సోషల్ సెక్యూరిటీ స్కీం..

కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం స్థిరీకరణ మీద వేసిన కమిటీ రెకమండ్ చేసినట్లుగా రివైజ్డ్ చేసిన బేసిక్, వీడీఏ మీద యాజమాన్యం 7 శాతం చెల్లిస్తుంది. కార్మికుడి నుంచి మరో 7 శాతం రికవరీ చేస్తుంది.

కార్మిక హక్కులు పోగొట్టిన ఏఐటీయూసీ

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో హక్కులను పోగొట్టింది ఏఐటీయూసీ కార్మిక సంఘమేనని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆరోపించారు. బుధవారం జీడీకే-1వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో 22 వేల మందిని ఇంటికి పంపించిన ఘనత ఏఐటీయూసీదేనని విమర్శించారు. ఆస్పత్రులను మూసివేయించిందని, అండర్‌గ్రౌండ్ గనుల మూసివేత, ప్రైవేటీకరణ జరిపించిందన్నారు. నాయకులు యాదగిరి సత్తయ్య, షబ్బీర్ అహ్మద్, కనవేణి బాలయ్య, కన్నం సత్యనారాయణ, కొల్లూరి బాలయ్య, గోరుపాటి ఆనంద్, బి.మోహన్, కోండ్ర శంకర్, బండారి సాగర్, గౌహార్‌బేగ్, తూడి రామస్వామి, జూపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా డిపెండెంట్ ఉద్యోగాలివ్వాలి

మందమర్రి(మంచిర్యాల జిల్లా): షరతులు లేకుండా సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు అమలు చేయాలని సింగరేణి డిపెండెంట్ యువసేన అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరహార దీక్షలు ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడారు. సభ్యులు కందుల వెంకటేష్, బరిగల సతీష్, జాన రాజ్‌గౌడ్, ముంజం రాకేష్, కోమ్ము సమ్మయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. దీక్షలకు వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల సతీష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సంగి సంతోష్, టీడీపీ చెన్నూరు నియోజక వర్గ ఇన్‌చార్జి దుర్గం నరేష్, దళిత బహుజన పార్టీ కన్వీనర్ చీర్ల సత్యం, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజ్, సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు.



దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

665 పోస్టులు.. 47వేల దరఖాస్తులు

బదిలీ వర్కర్ల దరఖాస్తుకు మూడు రోజులే గడువు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో బదిలీ వర్కర్ల పోస్టులకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. 665 ఖాళీలు ఉండగా ఈ నెల 30వ తేదీ వరకు 47 వేల దరఖాస్తులు వచ్చాయి. గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఇటీవల సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

పదో తరగతి అర్హతతో నియమించే ఈ పోస్టులకు ఆగస్టు 7వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకు గడువు ఉంది. దరఖాస్తుదారులు తమ హార్డ్ కాపీలను సెప్టెంబర్ 12వ తేదీలోగా సమర్పించవచ్చు. దరఖాస్తుల స్క్రూటినీ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అనంతరం పరీక్ష తేదీ నిర్ణయిస్తామని సింగరేణి అధికార వర్గాలు తెలిపాయి.



దరఖాస్తు చేసుకునేందుకు బారులుదీరిన అభ్యర్థులు

యాజమాన్యం వినకపోతే సమ్మెకు వెనుకాడం

సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): ఈ నెల 31న జరిగే పూర్తిస్థాయి జేబీసీసీఐ సమావేశంలో కార్మికులకు వ్యతిరేకంగా ఒప్పందం ఉంటే తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఈవిషయంలో యాజమాన్యం వినకుంటే సమ్మెకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సింగరేణిలో గెలుపొం దిన జాతీయ యూనియన్ ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్ కార్మికులను మోసం చేశాయని విమర్శించారు. కొమురయ్య, హన్మంతు, తిరుపతి, కొమురయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, అహ్మద్ పాషా, ప్రభాకర్, నాగేశ్వర్‌రావు, గోపాల్, లక్ష్మయ్య, రాజయ్య పాల్గొన్నారు.



కబ్జాలో చెరువు శిఖం



మహదేవపూర్: చెరువులను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు, నీటిపారుదల ఇంజనీర్లు పట్టించుకోకపోవడంతో చెరువు శిఖంను రైతులు యధేచ్ఛగా కబ్జా చేసుకుని దున్నుకుంటున్నారు. దీంతో చెరువులు మాయం అవుతున్నాయి. మహదేవపూర్ మండల కేంద్రంలోని దామెర చెరువు శిఖం 75 శాతం కబ్జాకు గురైంది. అక్రమంగా కబ్జాలకు పాల్పడిన రైతులు చెరువు శిఖం దున్నడంతో చెరువులు పూడుకుపోతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించి శిఖం దున్నినవారిపై చర్యలు తీసుకోవాలి.

–మేరుగు లక్ష్మణ్‌కుమార్, సోషల్ వర్కర్, మహదేవపూర్

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

వేధిస్తున్న టీచర్ల కొరత

- 13 పాఠశాలలకు కేవలం ఐదుగురు టీచర్లు
- ఖాళీగా ఉన్న పలిమెల మండల విద్యాధికారి పోస్టు
- నాణ్యమైన విద్యకు దూరమవుతున్న అడవిబిడ్డలు

మహదేవపూర్:

నూతనంగా ఏర్పడిన పలిమెల మండలంలో 42 ఉపాధ్యాయ పోస్టులు అవసరం ఉండగా ప్రస్తుతం కేవలం ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగితా 37 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండల విద్యాధికారి పోస్టు కూడా ఇంతవరకు భర్తీ కాలేదు. మండలంలో రెండు ప్రాథమికోన్నత పాఠశాలలు, 11 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రాంభమై మూడు మసాలు గడుస్తున్నా.. పాఠశాలలను పట్టించుకున్న నాథుడే లేడు. రెండు నెలల తర్వాత విద్యావాలంటీర్లను నియమించారు. మండల కేంద్రమైన పలిమెల యూపీఎస్‌లో ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేకపోవడం గమనార్హం. పలిమెల, పంకెన గ్రామాల్లో మాత్రమే ప్రాథమికోన్నత పాఠశాలలుండగా పలిమెలలో 9 పోస్టులు, పంకెనలో 7, బోడాయిగూడెంలో 2, అప్పాజీపేటలో 2, లెంకలగడ్డలో 2, మోదేడులో 2, భూర్గుగూడెంలో 1, ధమ్మూరులో 2, సర్వాయిపేటలో 2, నీలంపల్లిలో 2, కామన్‌పల్లిలో 2, వెంచంపల్లిలో 2, ముకునూరులో 2 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పంకెనలో ఇద్దరు, సర్వాయిపేటలో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు.



పంకెనలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం

రాజీవ్ విద్యా మిషన్ నిధులతో ప్రతి గ్రామంలో పాఠశాల భవనాలను నిర్మించారు. పంకెనలో ఏర్పాటు చేసిన కస్తూరీభాగాంధి బాలికల విద్యాలయంలో కేవలం 9 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా వీరికి విద్యాబోధన చేసేందుకు ఆరుగురు సీఆర్‌టీలు ఉన్నారు. ఈ విద్యాసంవత్సరం ఇంకా విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేయలేదు .పలిమెల, పంకెన యూపీఎస్ పాఠశాలలకు పంపిణీ చేసిన కంప్యూటర్ల ప్యాకింగ్‌ను ఇంతవరకు విప్పనేలేదు. జిల్లా కలెక్టర్ పలిమెల మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అడవిబిడ్డల విద్యా పరమైన సమస్యలను తీర్చాల్సి అవసరం ఎంతైనా ఉంది.

న్యూస్ బాక్స్

మహదేవపూర్ మండల విద్యాధికారిగా శ్రీనివాస్



శ్రీనివాస్

మహదేవపూర్: మహదేవపూర్ మండల విద్యాధికారిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యన్నెంపల్లి శ్రీనివాస్‌కు అధనపు భాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం మండల విద్యావనరుల భవన్‌లో శ్రీనివాస్ ఎంఈఓగా భాధ్యతలు స్వీకరించారు. గత కొంత కాలంగా కాటారం ఎంఈఓకు అదనపు భాధ్యతలు ఇవ్వడంతో మండలంలో విద్యావ్యవస్థ కుంటుపడింది. నూతనంగా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలో బోధనాభ్యాసన అభివృద్ధి కార్యక్రమాన్ని నూరుశాతం అమలు చేస్తామన్నారు. విద్యార్థులందరూ రాయడం, చదవడం, లెక్కలు చేసే విధంగా తయారు చేస్తామన్నారు. మండలంలో విద్యాభివృద్ధికి పాటుపడుతానన్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకుంటామని, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అందరి సహకారంతో పాఠశాలల క్రమం తప్పకుండా నడిచేలా కృషి చేస్తామన్నారు.

సెప్టెంబర్ 5న ఇంటర్వ్యూలు

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు సెప్టెంబర్ 5న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని పది గ్రామ పంచాయతీల్లో 24 యూనిట్లకు గాను 281 మంది ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోరకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. కాగా తాడిచర్లలో 77 , మల్లారంలో 10, చిన్నతూండ్లలో 19, పెదతూండ్లలో 29 మంది రుణాల కోరకు దరఖాస్తులు చేసుకోగా వీరికి పెద్దపల్లి జిల్లా మంథని ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంకు అధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలి

- సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి
- టీసీపీఎస్‌ఈ అసోసియేషన్ నాయకులు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కాటారం: సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టరావిష్కరించారు. పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ పెన్షన్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారి అనేక రకాలుగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. తమ డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలిసి చీకటి దినంగా పాటిస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీసీపీఎస్ఈఏ, డీటీఎఫ్, ఎస్సీ–ఎస్టీ ఉద్యోగ సంఘం, ఆర్‌యూపీపీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి.శంకర్, జె.కరుణాకర్‌రావు, గడ్డం లక్ష్మయ్య, రాధాకృష్ణ, లక్ష్మయ్య, మధూకర్, బి.నర్సింహస్వామి, ఎల్.ప్రతాప్, ప్రకాశ్, రాజేంద్రప్రసాద్, రాజేందర్, యుగంధర్, సుభాష్, మొగిలి, తిరుపతి, రఘునందన్, వెంకటేశ్, రవీందర్, సుమన్, రమేశ్, వెంకటరమణ, జగన్ పాల్గొన్నారు.

దామెరకుంటలో పోలీసుల కార్డన్ సెర్చ్

కాటారం: మండలంలోని దామెరకుంటలో బుధవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాటారం, మహదేవపూర్ సీఐలు శంకర్‌రెడ్డి, రమేశ్‌ల ఆధ్వర్యంలో పోలీసుల బృందం ఉదయాన్నే గ్రామాన్ని చుట్టిముట్టి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో సరైన ధృవీకరణ పత్రాలు, ఆధారాలు లేకుండా వినియోగిస్తున్న పలు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనపర్చుకొని స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఇటీవల పలు ప్రాంతాల్లో అపహరణకు గురైన ద్విచక్రవాహనాలు మండలంలో ఉన్నట్లు సమాచారం అందడంతో ఈ కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు సమాచారం. కాటారం ఎస్సైలు టి.కిరణ్. శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

లోకల్ వాయిస్

వంతెన నిర్మాణం పూర్తి చేయాలి

మహదేవపూర్:
మండలంలోని పెద్దంపేట గ్రామానికి రవాదారి సౌకర్యం లేదు. వాగుపై వంతెన నిర్మాణం పనులు గత నాలుగేళ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. వానా కాలం మాకు వనవాసం తప్పడం లేదు. కలెక్టర్ స్వయంగా ఆదేశించినా ఇంజనీరింగ్ అధికారుల్లో చలనం లేదు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలి.



–చిడెం కిష్టయ్య, పెద్దంపేట

సాక్షి జయశంకర్
గురువారం | ఆగస్టు | 31 | 2017



న్యూస్ బాక్స్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన నాగమణికి సీఎం సహాయ నిధి నుంచి 8వేల రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కును బుదవారం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మార్క రాముగౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జగపతినాయక్, రూపానాయక్, పుట్టపాక రాజయ్య, మాదరి శ్రీను, జంగు తదితరులు ఉన్నారు.

ఐఎస్ఎల్ నిర్మాణాలపై సర్వే

కాటారం: మండలంలోని ధర్మాసాగర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సర్వే నిర్వహించారు. గ్రామంలో సుమారు 40 మంది లబ్ధిదారులు మరుగుదొడ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఐకేపీ సీసీ రతన్‌సింగ్ తెలిపారు. గ్రామాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ లేని వారు 18శాతం జీఎస్టీ కలుపుకొని రూ. 884, స్టవ్ కోసం రూ. 990 చెల్లించి కనెక్షన్ పొందవచ్చని సూచించారు.

విలేకరిని పరామర్శించిన మాజీ మంత్రి

మహాముత్తారం: మండలంలో ఓ దినపత్రికలో పనిచేస్తున్న విలేకరి జాడి రాజయ్య గత వారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు యామన్‌పల్లిలో పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ముక్కెర రాజమల్లు తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో రాజమల్లును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మాజీమంత్రి వెంట మహాముత్తారం ఎంపీపీ మెండ వెంకటస్వామి, మహాముత్తారం కాంగ్రెస్ అధ్యక్షుడు లింగమల్ల దుర్గయ్య, జెడ్పీటీసీ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి, మడిపల్లి సమ్మయ్య, సర్పంచ్‌లు బెల్లంకొండ కిష్టయ్య, లచ్చయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్, కటిక సత్యం ఉన్నారు.

కాళేశ్వరాలయంలో శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు

కాళేశ్వరం: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామిని మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దర్శించుకున్నారు. బుధవారం ఆయన కాళేశ్వరాలయానికి మధ్యాహ్నం రాగా ఆలయంలో అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది భోజన సమయం కావడంతో ఇంటికి వెళ్లారు. అంతలోనే శ్రీధర్‌బాబు స్వామి వారి దర్శనానికి వచ్చారు. అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది ఆయన వచ్చిన అరగంటకు ఈఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆలయానికి వచ్చారు. శుభానందదేవి ఆలయంలో శ్రీధర్‌బాబును అర్చకులు కృష్ణమూర్తిశర్మ స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించారు. నాయకులు తిరుపతి, రాజబాబు, విలాస్‌రావు, శ్రీనివాసరెడ్డి, రమణ, నాగేష్, రవిచందర్, నాగరాజు, గీతాబాయ్ పాల్గొన్నారు.

పొలాలకు వెళ్లే దారిలో జేసీబీలు

మహదేవపూర్: మహదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో పంట పొలాలకు వెళ్ళే రహదారిలో ఇసుక కాంట్రాక్టర్లకు చెందిన జేసీబీలు తిరుగుతుండటంతో తరుచూ రోడ్డు గుంతలమయం అవుతోంది. రైతులు తమ ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, నాగళ్లను పొలాలకు తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. మట్టిరోడ్డుపై భారీ యంత్రాలు నడువకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతులు వ్యవసాయపనులను వినియోగించే కేజ్‌వీల్స్ ట్రాక్టరు రోడ్డుపై నడిపితే జరిమానా విధించే అధికారులు జేసీబీలకు ఎందుకు జరిమానా విధించరని ప్రశ్నిస్తున్నారు.



12 గ్రామపంచాయతీలకు ఒకే బ్యాంక్

- నోట్లరద్దు తర్వాత పెరిగిన రద్దీ
- ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

మహాముత్తారం: నోట్ల దర్దు అనంతరం పెద్దెత్తున బ్యాంకుల్లో వినియోగదారులు ఖాతాలు తెరిచారు. ప్రతి పనికీ బ్యాంక్‌తోనే అనుసంధానం చేయడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలో 12 గ్రామపంచాయతీలకు మండలకేంద్రంలో ఒకేఒక్క తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉంది. ప్రతి నెల పెన్షన్ తీసుకోవడానికి వృద్ధులు మారుమూల ప్రాంతాలైన సింగారం, నర్సింగాపూర్, యత్నారం తదితర గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీరా బ్యాంక్‌కు వచ్చాకా వందలసంఖ్యలో వినియోగదారులు బారులు తీరడంతో ఇబ్బందులు తప్పడం లేదు. బుధవారం బ్యాంక్ వద్ద బాగా రద్దీగా ఉండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తోపులాటలో క్యాష్ కౌంటర్ వద్ద గల అద్దం పగిలిపోయింది. దీంతో బ్యాంక్ సిబ్బంది కాసేపు లావాదేవీలను ఆపివేశారు. మండల కేంద్రంలో మరో బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. బ్యాంక్ మేనేజర్‌ను వివరణ కోరగా పెన్షన్ దారులు ఎక్కువగా రావడంతో తోపులాటలో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.

భర్త ఇంటి ఎదుట మొదటి భార్య ఆందోళన

కాటారం: తనకు న్యాయం చేయాలని కోరుతూ భర్త ఇంటి ఎదుట మొదటి భార్య, కూతురు ఆందోళనకు దిగిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని దేవరాంపల్లికి చెందిన కామిడి మధుసూదన్‌రెడ్డికి మల్హర్ మండలం కొయ్యూర్‌కు చెందిన ఒడేటి రమాదేవికి గత 1996లో వివాహం జరిగింది. ఈ దంపతులకు కూతురు అహల్య ఉంది. పలు కారణాలతో 2003లో వారు ఇరువురు విడిపోయారు. ఇదే క్రమంలో మధుసూధన్‌రెడ్డి మరో మహిళను రెండవ వివాహం చేసుకున్నాడు. గత పది సంవత్సరాల కాలంగా మధుసూధన్‌రెడ్డి తమ వద్దకు తరుచూ వచ్చిపోతుండే వాడని రమాదేవి తెలిపింది. కుటుంబ బాగోగులు చూసుకోవడంతో పాటు కూతురును చదివిస్తున్నాడని, ఇంటర్‌లో మంచి మార్కులు సాధిస్తే ఉన్నత చదువులు చదివిస్తానని మధుసూధన్‌రెడ్డి హామి ఇచ్చినట్లు రమాదేవి తెలిపింది. ఈ విషయం ప్రస్తావించగా ఉన్నత చదువులు చదివించే స్థోమత తనకు లేదని మీది మీరు చూసుకోవాలని పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్నాడని రమాదేవి తెలిపింది. తనకు న్యాయం జరిగే వరకు ఇంటి ముందు నుంచి కదిలేది లేదని తన కూతురుతో కలిసి ఆందోళన చేపట్టింది.

బ్యాంక్ అధికారులను సన్మానించిన టెస్కాబ్ చైర్మన్

కాటారం: కాటారం కేడీసీసీ బ్యాంక్ పరిధిలోని మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా వంద శాతం రుణాల రికవరీకి కృషి చేసిన కాటారం బ్యాంక్ అధికారులు, మహాముత్తారం పీఏసీఎస్ సీఈఓ, చైర్మన్‌ను బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కేడీసీసీ జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు సన్మానించారు. కేడీసీసీ కాటారం శాఖ మేనేజర్ సరోజనతో పాటు ఫీల్డ్ ఆఫీసర్ దుంపల వెంకట్రాజం, మహాముత్తారం సంఘం సీఈఓ మార్క శ్రీధర్, చైర్మన్ లక్కిరెడ్డి నర్సింహారెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ సత్యనారాయణ, డీజీఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు.


ఫీల్డ్ ఆఫీసర్ ను సన్మానిస్తున్న చైర్మన్ రవీందర్‌రావు

విద్యార్థులను అభినందించిన ఎస్సైలు


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్సైలు కిరణ్, శ్రీనివాస్

కాటారం: మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన పాఠశాలల స్థాయి క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి డివిజన్ స్థాయికి ఎంపికైన కేంబ్రిడ్జి క్రిష్ణవేణి పాఠశాల విద్యార్థులను బుధవారం కాటారం ఎస్సై టి.కిరణ్, రెండవ ఎస్సై శ్రీనివాస్, ట్రస్మా ఐదు మండలాల అధ్యక్షుడు సంపత్‌రావు అభినందించారు. అన్ని విభాగాల్లో కలుపుకొని 15 మంది వరకు డివిజన్ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. త్వరలో డివిజన్ స్థాయిలో నిర్వహించే పోటీల్లో విద్యార్థులు మండలం తరుపున ఆడనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.సత్యంవర్మ, పీఈటీ వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ఔట్‌పోస్టును సందర్శించిన డీఎస్పీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కన్నెపల్లి వద్ద ఏర్పాటు చేసిన పోలీసు ఔట్ పోస్టును కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాదరావు బుధవారం సాయంత్రం సందర్శించారు. మహారాష్ట్ర–తెలంగాణలకు వచ్చే వాహనాలు, అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక నిఘాను పెట్టాలని పోలీసులకు సూచించారు. ఆయన వెంట మహదేవపూర్ సీఐ రమేష్, ఎస్సై తిరుపతిరావు ఉన్నారు.

ఇంటర్వ్యూ

అధికారి: ఉదయ్‌కుమార్, ఎస్ఐ, మహదేవపూర్
అంశం: శాంతి భద్రతలు



మహదేవపూర్:

ప్రశ్న: మండలంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయి?

జవాబు: మండలంలో ప్రశాంత వాతవరణం ఉంది. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి.

ప్రశ్న: మండలంలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి, అన్నారం పంప్‌హౌజ్‌ల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జవాబు: మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని బ్యారేజీలు, పంప్‌హౌజ్‌ల రక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాం. మేడిగడ్డలో, కాళేశ్వరంలో సీఆర్‌పీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేశాం.

ప్రశ్న: ఒక్క పోలీసు స్టేషన్ పరిధిని మూడు స్టేషన్‌లుగా విభజించారు కదా? సిబ్బంది కొరత ఏర్పడిందా?

జవాబు: మహదేవపూర్ స్టేషన్ పరిధిలోని పలిమెల, కాళేశ్వరంలలో కొత్త స్టేషన్‌లు ఏర్పాటు అయ్యాయి. సిబ్బంది కొరత ఉన్నా సీఆర్‌పీఎఫ్ బలగాలు, జిల్లా గార్డులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్రశ్న: గణపతి నిమజ్జనానికి రాష్ట్ర నలుమూలల నుంచి కాళేశ్వరం త్రివేణి సంగమ స్థానానికి వస్తారు కదా ఎలాంటి రక్షణ ఏర్పాట్లు చేస్తున్నారు?

జవాబు: సెప్టెంబర్ 2 వతేది అర్ధరాత్రి నుంచి 4వ తేది తెల్లవారు జాము వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి గణపతులను కాళేశ్వరంలో నిమజ్జనం చేయడానికి వస్తారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా 'వన్‌వే' ఏర్పాటు చేస్తాం. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: గోదావరిలో ప్రమాదాలు సంభవించకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: నిమజ్జనం సందర్భంగా గోదావరిలో ప్రమాదాలు సంభవించకుండా గజ ఈతగాళ్లను నియమిస్తాం. క్రమవరుసలో నిమజ్జనానికి అనుమతి ఇస్తాం.



రోడ్డు ఇలా... నడిచేదెలా ?



ములుగు రూరల్: వెంకటాపురం(కె) మండలంలోని వీఆర్‌కేపురం(చొక్కాల)లో రోడ్లలన్నీ బురదమయంగా మారాయి. ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. చిన్నవర్షానికి రోడ్లన్నీ బురదమయమవుతున్నాయి. ప్రజలు నానా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయాలి.

– సాదనపల్లి కిరణ్‌కుమార్, వీఆర్‌కేపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

గోగుపల్లి .. ఓ రోగాలపల్లి

- ఆధ్వానంగా ఏజెన్సీ గ్రామాలు
- బురదరోడ్లు, కంపు కాలనీలు
- విపరీతంగా దోమలు
- వ్యాధుల బారిన ప్రజలు

ఏటూరునాగారం:

ఐటీడీఏకు కూత వేటు దూరంలోని ఉన్న గోగుపల్లి దాని శివాపురం గ్రామాలు ముళ్లకట్ట, రాంపురం, రొయ్యూరు, వీరాపురం, తాళ్లగడ్డ, ఏటూరు, సింగారం రోగాలతో సతమతమవుతున్నాయి. ఈ గ్రామాల్లోని రోడ్లన్నీ బురద గుంటలను తలపిస్తున్నాయి. ఇంటి నుంచి అడుగు పెడితే మోకాలు లోతు బురదలో దిగాల్సి వస్తోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ ఊళ్లోకి వెళ్లినా బురదరోడ్లు, కంపుకొడుతున్న కాలనీలే దర్శనమిస్తున్నాయి. విఫరీతంగా దొమలు వ్యాప్తి చెంది ప్రజలు మలేరియా, డెంగీ జ్వరాల బారిన పడుతున్నారు. ఈ గ్రామాల అభివృద్ధిని ఐటీడీఏ పట్టించుకోకపోవడంతో పారిశుధ్యం లోపించింది.

పీడిస్తున్న జ్వరాలు

గ్రామానికి చెందిన సుగుణ అనే మహిళ ఇటీవల జ్వారం బారిన పడి మృతి చెందింది. రైతు యానాల సమ్మిరెడ్డి డెంగీ జ్వరంతో రూ. లక్ష వరకు ఖర్చు చేసి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. గిలకత్తుల హర్షవర్ధన్ డెంగీతో బాధపడుతూ వరంగల్ చికిత్స పొందుతున్నాడు. లక్కపెల్లి అమిత మలేరియాతో మంచం పట్టింది. రాజు మలేరియా మూలుగుతున్నాడు.

పట్టించుకోని పంచాయతీ అధికారులు

శివాపురం పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలన్నీ ఆధ్వానంగా మారిన పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఎంపీపీ ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీ అయినప్పటికీ అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు.





బురదరోడ్డులో నడుచుకుంటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు , బురదలో నడుస్తున్న బాలుడు

ఎక్కడ చూసినా చెత్తే..



గ్రామంలో ఎక్కడ చూసినా బురదే దర్శనమిస్తోంది. చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. బతకడం కష్టంగా ఉంది. నా 50 ఏళ్ల వయస్సులో ఊరు ఇంత అధ్వానంగా ఎప్పుడు మారలేదు. సర్పంచులు, అధికారులు మారినా ఊరు మారడం లేదు. రోగం వచ్చి రూ. లక్ష వరకు ఖర్చయ్యాయి.

–యానాల సమ్మిరెడ్డి, గోగుపల్లి

వివాదాస్పద భూమిలో నాట్లను అడ్డుకున్న పోలీసులు



నాటును అడ్డుకుంటున్న పోలీసులు

ములుగ: కోర్టు కేసులో ఉన్న భూమిలో నాట్లు వేస్తుండగా బుధవారం పోలీసులు అడ్డుకున్నారు. ములుగు శివారులో 1038, 1033లోని 3.20 గుంటల భూమి విషయంలో మండల కేంద్రానికి చెందిన ఓదెల రమేశ్, ఇంతియాజ్‌లు మధ్య వివాదం నెలకొంది. ఇంతియాజ్ కోర్టును ఆశ్రయించగా ఇంజక్షన్ విడుదల చేశారు. బుధవారం ఓదెల రమేశ్ పొలంలో నాట్లు వేస్తుండగా పోలీసులు అడ్డుకొని నాట్లు వేస్తున్న వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

రికార్డులు పరిశీలించిన సబ్‌కలెక్టర్

వెంకటాపురం(కె): వెంకటాపురం మండలంలో ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్ బుధవారం పర్యటించారు. రెవెన్యూ కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. గ్రామసభల నిర్వహణ తీరుపై పాలకుర్తి భిక్షంను ఆరా తీశారు.

సమాచారం

ములుగు: మండలకేంద్రంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఓపీ సేవలు ఉంటాయి. ప్రసూతి, ఎమర్జెన్సీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉటుంది. ఓపీలో ముగ్గురు, వార్డు డ్యూటీలో ఒక డాక్టర్ ఉంటారు.

గ్యాస్ సమాచారం

మండలకేంద్రంలోని లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుకింగ్ చేసుకున్న ఆయా మండలాల వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా ఉంటుంది. ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేటల్లో పలు గ్రామాలకు గ్యాస్ బండలు అందిస్తారు. బుకింగ్ కోసం వినియోగదారులు 9666012345 నెంబర్‌కు సంప్రదించాలి.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

డీఎస్పీ దక్షిణమూర్తి

ములుగు: గణేశ్ నిమజ్జనం, బక్రీద్ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాతి భద్రలకు విఘాతం కలుగకుండా చూడాలని కోరారు. చట్టం అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి డీజే అనుమతులు లేవన్నారు. సీఐ సాయిరమణ, ఎస్సై ఓదెల వెంకటేశ్ ఉన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పీ దక్షిణమూర్తి

భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు

వెంకటాపురం(కె): మండలంలో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పాలకుర్తి భిక్షం అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు కాని రైతులు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. పట్టాదారు చనిపోతే అనుభవదార్ల పేర్లను రికార్డుల్లో నమోదు చేయించుకోవాలన్నారు. 1970 రికార్డు ప్రకారం పరిశీలించి రికార్డుల్లో ఉన్న తప్పులను తొలగించి రికార్డు సరి చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు.



దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

హరితహారాన్ని నిర్లక్ష్యం చేయొద్దు: ఏపీడీ

వాజేడు: హరితహారంపై కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయొద్దని ఈజీఎస్ ఏపీడీ వెంకట రమణ అన్నారు. బుధవారం వాజేడుకు వచ్చిన ఆయన ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బందితో ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత లక్ష్యం పూర్తిచేయకపోవడంపై ఆరా తీశారు. లక్ష్యం పూర్తి చేసేలా చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

లోకల్ వాయిస్


జాబ్ కార్డులు ఇప్పించాలి



ఏటూరునాగారం: నిరుపేదలకు జాబ్ కార్డులు లేక ఉపాధి పనులు కోల్పోతున్నారు. గతంలో తల్లిదండ్రుల జాబ్ కార్డులపై పనిచేసే వాళ్లం. ఇప్పుడు వివాహం జరిగింది. జాబ్ కార్డులు ఇవ్వాలి. జాబ్‌కార్డులు లేక డబ్బులు చెల్లించడంలో ఇబ్బందులు వస్తున్నాయి. జాబ్‌కార్డులు ఉంటే పైసలు సకాలంలో వస్తాయి. జాబ్‌కార్డులు వచ్చే విధంగా చూడాలి.

–దుర్గం మల్లికాంబ, ఏటూరునాగారం.

ఉపాధి డబ్బులిప్పించాలి



ఏటూరునాగారం: వంద రోజుల పనులు చేసి రెండు నెలలవుతున్నా డబ్బులు రావడం లేదు. కాయకష్టం చేసి పనులు చేస్తే ఈజీఎస్ సిబ్బంది సకాలంలో డబ్బులు చెల్లించడం లేదు. రోజు కార్యాలయానికి వచ్చిపోతున్నాం. డబ్బులు తీసుకొనివాళ్లు 300ల మందికిపైదాగా ఉన్నారు. కష్టపడి పనిచేస్తే డబ్బులు ఇవ్వకపోతే ఎలా. ఇప్పటికైనా డబ్బులు ఇచ్చి ఆదుకోవాలి.

– ముప్పిడి లక్ష్మి, ఏటూరునాగారం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

తహసీల్దార్ లక్ష్మయ్యకు అస్వస్థత



తహసీల్దార్‌కు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఎస్ఎస్‌తాడ్వాయి: తాడ్వాయి తహసీల్దార్ పొదెం లక్ష్మయ్య బుధవారం అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఆయన రిటైర్మెంట్ ఉన్నందున పెండింగ్ పనులను పూర్తి చేస్తున్న క్రమంలో పనిఒత్తిడితో ఆయన అస్వస్థతకు గురయ్యాడు. సిబ్బంది ఆయనను తాడ్వాయి పీహెచ్‌సీకి తరలించారు. వైద్యాధికారి రమేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు.

మృతురాలి కుటుంబానికి సీతక్క పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని కొడిశలకుంటకు చెందిన సోల్తెటి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ధనసరి సీతక్క బుధవారం పరామర్శించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మార్క విజయ్‌కుమార్, నాయకులు వాకిటి రామక్రిష్ణారెడ్డి, భూక్య అమర్‌సింగ్, మంకిడి పూర్ణచందర్, రాయకకంటి కుమారస్వామి, ఆనందరావు, చదువు రాంరెడ్డి, బాలాజీ, చల్లా రాము, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

4న పీడీఎస్ బియ్యం వేలం

ములుగు: మండలంలోని పలు గ్రామాల్లో దుకాణాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని గత నెల 25న విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ బియ్యాన్ని పబ్లిక్ ఆక్షన్, వ్యాట్ లైసెన్స్ ఓల్డర్ ద్వారా సెప్టెంబర్ 04న తన కార్యాలయంలో వేలం వేయనున్నట్లు తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీ పెట్టుకున్నవారు 04వ తేదీ 11 గంటలకు వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమ్మెనోటీసు

ఎస్ఎస్‌తాడ్వాయి: సమస్యలు పరిష్కారం కోసం సాక్షరభారత్ కోఆర్డినేటర్లు గురువారం నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు మండల కోఆర్డినేటర్ బాగే శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాక్షరభారత్ యూనియన్ పిలుపు మేరకు బుధవారం కోఆర్డినేటర్లు ఎంపీడీఓ వసుమతికి సమ్మె నోటీసు అందజేశారు.



ఎందుకిలా వదిలేశారు ?

ఏటూరునాగారం: మండలంలోని శివాపురం ప్రభుత్వ పాఠశాలలో హరితహారం మొక్కలను నిర్లక్ష్యంగా పడేశారు. పోలీసులు ఇటీవల గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రజలకు నిమ్మ, ఇతర మొక్కలు పంపిణీ చేశారు. కానీ వాటిని నాటకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఇప్పటికైనా పోలీసులు, ప్రజలు స్పందించి మొక్కలను నాటి సంరక్షించాలని వన ప్రేమికులు కోరుతున్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి



సీపీఎస్‌ను రద్దు చేయాలని నినాదాలు చేస్తున్న దృశ్యం

ఎస్ఎస్‌తాడ్వాయి: ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం చేసేలా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని బుధవారం ఉద్యోగులు డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని సెప్టెంబర్ ఒకటిన చేపట్టనున్న సామూహిక సెలవు, ధర్నాకు యూటీఎఫ్ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు ప్రకటించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యం కావాలన్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పాపరావు, ప్రధాన కార్యదర్శి అలెం భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ ఒకటిన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాలో ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి కందిక రాజు, అసోసియేట్ అధ్యక్షుడు సాంబయ్య, మహిళ అధ్యక్షురాలు రేఖాదేవి, కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు కీర్తిమంతరావు, సమ్మయ్య, చంద్రయ్య, శివరాం పాల్గొన్నారు.

సెప్టెంబర్ ఒకటిన మూకుమ్మడి సెలవు

వాజేడు: సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ ఒకటిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మూకుమ్మడి సెలవు పెట్టనున్నట్లు జాక్టో సభ్యులు తెలిపారు. బుధవారం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జాక్టో సభ్యులు సూర్యనారాయణ, వెంకన్న, నాగేశ్వరరావు, వీరాస్వామి, రఘుపతి, రాములు, బాలాజీ, సుజాత, నాగలక్ష్మి, తాతబ్బాయి, సత్యవతి, శ్రీదేవి, శైలజ, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని ప్రతి ఉద్యోగి వ్యతిరేకించాలని టీఎస్‌పీటీఏ మండల అధ్యక్షుడు మంచర్ల టివి వీరభద్రం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

గణమైన పూజలు



అన్నదానం చేస్తున్న పస్రా సీఐ



ఏటూరునాగారం: కుంకుమ పూజలు చేస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండలకేంద్రంలోని బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద బుధవారం కుంకుమ పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో ఆరు రోజు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన నిర్వహించారు. బొడ్రాయి కమిటీ నిర్వాహకులు కత్తెర శ్రీను, గాదె సతీష్, కుమార్, రఘు, ప్రభాకర్, సతీష్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: గణపతి మండపాల వద్ద అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పస్రా సర్కిల్ సీఐ బాలాజీ అన్నారు. మండలకేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మత సమసరస్యంతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.

వెంకటాపురం(కె): వెంకటాపురం మండలకేంద్రంలోని గణపతి మండపాల వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. పాత మార్కెట్ సెంటర్‌లో మారుతి జ్యూయలర్స్ యజమాని వెంకటరమణ దంపతులు, జగదంబా సెంటర్‌లో మెకానిక్ వర్కర్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ముదుంబ శ్రీనివాస్, జాగర శాంతమూర్తి, కోటి రెడ్డి, రాధాస్వామి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

ములుగు: సెప్టెంబర్ 09న ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వ్యాసరచన పోటీలకు 10వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను హాజరు కావాలని ఆ సంఘం వరంగల్ రూరల్, జయశంకర్ జిల్లా కన్వీనర్లు కాసుల రవికుమార్, సందబాబు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. 'కాళోజీ జీవితం-వ్యక్తిత్వం-కవిత్వం' అంశంపై విద్యార్థులు ఏ-4సైజు పేపరుపై 4 పేజీలు మించకుండా సెప్టెంబర్ 06 లోపు సందబాబుబాబు02 ఎట్‌ద రేట్ జీమెయిల్.కామ్ పంపించాలని సూచించారు. పూర్తి వివరాలకు 9542268055కి సంప్రదించాలని పేర్కొన్నారు.

కవి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాగృతి నాయకులు

ములుగు: జిల్లా కేంద్రంలో ఎల్లందు క్లబ్‌లో సెప్టెంబర్ 03న నిర్వహించనున్న కవి సమ్మేళనం కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం మండలకేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట జాగృతి జిల్లా అధ్యక్షురాలు వాంకుడోతు జ్యోతి ఆవిష్కరించారు. సాయంత్రం 4 గంటల నుంచి కవి సమ్మేళనం ప్రారంభమవుతుందని, కవులు, సాహిత్య పండితులు హాజరు కావాలని కోరారు. జాగృతి సాహిత్య విభాగం బాధ్యులు తాడిచెర్ల రవి, జిల్లా కో కన్వీనర్ జలగం మోహన్‌రావు, లీగల్ సెల్ కన్వీనర్ కన్నోజు సునిల్‌కుమార్, కోగిల మహేశ్, రాజు, జాజ నర్సింహులు, వెంకటేశ్వర్‌రెడ్డి, రక్షిత్, పాషా, సురేశ్, సందీప్, రాజు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఏటూరునాగారం: 2017–18 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరేందుకు సెప్టెంబర్ 4 వరకు గడువు ఉందని ఏటూరునాగారం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సురేందర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో చేరేందుకు 3 పాస్ ఫొటోలు, గతంలో చదివిన టీ.సీ, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్ర సమర్పించాలన్నారు. అలాగే ఇంటర్‌లో చేరేందుకు 3 పాస్ ఫొటోలు, పదో తరగతి జిరాక్స్ మెమో, కుల ధృవీకరణ పత్రంతోపాటు ఫీజులను మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో చెల్లించాలన్నారు.

ఇంటర్వ్యూ



గిరిధర్, చిన్న నీటిపారుదల శాఖ డీఈఈ, ఏటూరునాగారం.

అంశం: మిషన్ కాకతీయ పనుల అభివృద్ధి

ఏటూరునాగారం:

ప్రశ్న: మిషన్ కాకతీయ రెండో దశలో ఎన్ని చెరువులకు మంజూరు లభించింది ?

సమాధానం: మండలంలో 16 చెరువుల అభివృద్ధికి కోసం రూ. 5.93 కోట్లతో పనులు చేపట్టాం. 70 శాతం పనులు పూర్తయ్యాయి. మిగితా పనులు చేపట్టాల్సి ఉంది.

ప్రశ్న: సకాలంలో పనులు పూర్తిచేయని కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

సమాధానం: చెరువుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లకు మూడు దఫాలుగా నోటీసులు ఇచ్చి అనంతరం వారి పేర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నాం. ఆ పనులను మరో కాంట్రాక్టర్‌తో చేయిస్తాం.

ప్రశ్న: చెరువుల అభివృద్ధితో భూగర్భ జలాలు పెరిగాయా ?

సమాధానం: చెరువుల పూడికతీతతో భూగర్భ జలాలు 30శాతం పెరిగాయి. చెరువుల్లో నీటి మట్టం పెరగడంతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందిస్తున్నాం.

ప్రశ్న: తూములకు మరమ్మతు చేపట్టలేదు?

సమాధానం: ఎస్టిమేట్ ప్రకారం చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. తూములు రిపేరు చేయాల్సి ఉంటే మరో దశలో రిపేరు చేసి రైతులకు నీరు అందేలా చూస్తాం. తూములు పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటున్నాం.